జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024


## HAPPY
# Ganesha Chaturthi

May Lord Ganesha bless you with happiness, good fortune and success.

జనం గుండె చప్పుడు
మహానాడు™
Mahanaadu Media



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024

డిజిటల్ మీడియాలో ..

# జయహో "మహానాడు"

# 1,72,131

## ఈ-పేపర్ పాఠకులకు సగర్వంగా సవినయంగా సెల్యూట్



మార్చి 1 న ప్రారంభమైన మన

మహానాడు ప్రస్థానంలో కలిసి నడుస్తున్న,

మా అభిమాన పాఠకుల

అనుబంధానికి వందనం





సీనియర్ జర్నలిస్ట్

మార్తి సుబ్రమణ్యం

సంపాదక సారధ్యంలో





బోడేపూడి సుబ్బారావు (BSR)

సారధ్యంలో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు,

**వినాయక చవితి**

పర్వదిన శుభాకాంక్షలు..

**గమనిక:** వినాయక చవితి పర్వదినం సందర్భంగా శనివారం పత్రిక కార్యాలయానికి సెలవు. ఆదివారం ఆన్‌లైన్ ఎడిషన్ వెలువడదు. పునర్దర్శనం సోమవారం...

మేనేజింగ్ & డైరెక్టర్
**బీఎస్ఆర్**



# సురేష్ సరే..
# మిగిలిన వారెక్కడ?

- సురేష్‌ది అరెస్టా? లొంగుబాటా?
- పోలీసులు వచ్చేవరకూ ఇంట్లోనే ఉన్న నందిగం
- మందుకొట్టే వరకూ పోలీసులు బయటే ఉన్నారా?
- దళితకార్డు కోసమే నందిగం దొరికిపోయారా?
- సకలశాఖ మంత్రి బృందమే సలహా ఇచ్చిందా?
- అప్పిరెడ్డికి టీడీపీ నేతలే సహకరిస్తున్నారా?
- ఆయనకు ఓ గుంటూరు రూరల్ పోలీసు అధికారి ఉప్పందిస్తున్నారా?
- అప్పిరెడ్డితో గుంటూరు టీడీపీ నేతలకు వ్యాపార సంబంధాలు
- దేవినేని అవినాష్, జోగిని పట్టుకోలేరా?
- అవినాష్ బెజవాడలోనే ఉన్నారా?
- జోగికి అనారోగ్య సమస్యలతో జోగి జంప్
- వీరికి పోలీసులే సహకరిస్తున్నారా?
- దళితకార్డు సంధిస్తున్న వైసీపీ సోషల్‌మీడియా
- నందిగం భుజంపై తుపాకి పెట్టి సర్కారుపై

**గురి పెట్టే కులతంత్రం**

**(మార్తి సుబ్రహ్మణ్యం)**

టీడీపీ రాష్ట్ర కార్యాలయంపై ముష్కరమూకల దాడికి పథక రచన చేసిన మాజీ ఎంపి నందిగం సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. కానీ అదే కేసులో బెయిల్ తిరస్కరణకు గురై.. పరారీలో ఉన్న ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి జోగి రమేష్, వైసీపీ యువనేత దేవినేని అవినాష్‌ను పట్టుకోవడంలో జరుగుతున్న జాప్యంపై, టీడీపీ శ్రేణులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

వీరికి కొందరు పోలీసు అధికారుల సహకారం ఉందన్న అనుమానాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే నందిగం సురేష్ అరెస్టు నేపథ్యంలో.. దీనిని కులరాజకీయాలకు అనుకూలంగా మలచుకునే ఎత్తుగడతో, వైసీపీ సోషల్‌మీడియా రంగంలోకి దిగింది. దళిత కార్డు ప్రయోగంతో ఆ వర్గం మద్దతు సంపాదించాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తోంది. అసలు నందిగం అరెస్టు వెనుక చాలా పెద్ద డ్రామానే నడిచిందన్న ప్రచారం జరుగుతోంది.

నందిగం సురేష్‌ను హైదరాబాద్‌కు పరారవుతుండగా, శివార్లలో పట్టుకున్నామని పోలీసులు చెబుతున్నప్పటికీ.. ఆయనను హైదరాబాద్‌లోని తన నివాసం నుంచే మంగళగిరికి తరలించినట్లు ప్రచారం జరుగుతోంది. పోలీసులు వెళ్లే సమయానికి ఇంట్లోనే ఉన్న నందిగం మందు కొడుతున్నారని, అది అయిపోయేంత వరకూ పోలీసులు బయటే ఉన్నారని తెలుస్తోంది. అసలు నందిగం సమాచారాన్ని వైసీపీలోని సకలశాఖల సలహాదారు బృందమే పోలీసులకు లీక్ చేసిందంటున్నారు. అప్పటివరకూ తన రెండు ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసుకున్న నందిగం,



మిగతా.. 2లో

# యో.. చూసుకోబళ్లా?



- బాబూ.. నువ్వేంటీ? నీ వయసేంటీ?
- డైమండ్ జూబిలీకి వచ్చేశావు బాబాయ్
- హార్డ్ వర్క్ తగ్గించు బాబాయ్
- సీతయ్యకి తాతయ్యలాగా తయారయ్యావ్
- నువ్వు జీవిస్తున్నది నీ జీవితం కాదు.. మా జీవితం
- మాకోసమైనా రిస్కులు చేయకయ్యా
- నువ్వు మాకు అపూర్వం.. నువ్వు మాకు అపురూపం

**ఇంటికి కూడా వెళ్లకుండా తిరుగుతున్నావ్. నీ ఆలోచన ఎప్పుడూ జనం క్షేమం గురించే వుంటుందిలే గానీ, కాస్త నీ గురించి కూడా కాస్త పట్టించుకోవయ్యా బాబూ! ఏంటీ, నువ్వేమన్నా బాలాకుమారుడివి అనుకుంటున్నావా? నీకు అర్ధమవుతోందో లేదోగానీ, నువ్వు డైమండ్ జూబిలీకి వచ్చేశావు బాబాయ్!**

గతంలో కూడా ఇలాగే పనిచేశాను.. ఇప్పుడు కూడా ఇలాగే చేస్తానంటే ఎలాగయ్యా? అప్పట్లో అంటే నీ వయసు 57.. ఇప్పుడేమో 75. నీ వయసునైనా గౌరవించి కాస్త ఈ రకమైన హార్డ్ వర్క్ తగ్గించు బాబాయ్!

నువ్విప్పుడు చిన్న పిల్లాడితో సమానం. నిన్ననో, మొన్నో ఓ వీడియోలో చూశా.. నువ్వేంటీ? నీ వయసేంటీ?

పాతిక కిలోల బస్తాని లేపి అవతల పెట్టేశావు. నీ వయసుకి ఇలాంటి పనులు చేయడం కరెక్టా చెప్పు? పాతిక కిలోల బస్తాని లేపాలంటే పాతికేళ్ల వయసున్న కుర్రాళ్ళు కూడా వామ్మో అంటారు.. నువ్వేంటయ్యాబాబు..

చిటుక్కుమని లేపేశావ్.. లటుక్కుమని పక్కన పెట్టేశావ్. అయినా ఇలాంటి పనులు చేయాల్సిన అవసరం నీకేంటి బాబాయ్? అసలు నీకు చెప్పడం మా వల్ల కాదు స్వామీ...

ఈ వయసులో నిన్ను అపురూపంగా చూసుకోవాలి. జాగ్రత్తగా కాపాడుకోవాలి. నువ్వేమో సీతయ్యకి తాతయ్యలాగా తయారయ్యావ్. ఎవరి మాటా వినడు చంద్రయ్య అన్నట్టుగా ఇలాంటి హార్డ్ వర్క్ చేస్తున్నావ్.

అవును గానీ, ఈరోజు నువ్వు బుడమేరుకి గండి పడిన ప్రాంతానికి వెళ్ళినప్పుడు ఫంటు ఎక్కావు. అప్పుడు లైఫ్ జాకెట్ వేసుకోవాలని తెలియదా? దానికితోడు కాలు స్లిప్పయితే వాగులో పడిపోయేలా వున్న ఆ రైల్వే ట్రాక్ పక్క నుంచి వెళ్ళడమేంటి? కరెక్ట్.గా అప్పుడే రైలు రావడమేంటి?

సమయానికి చూసుకోకపోతే ఏమైపోయేది? యో.. చూసుకోబళ్లా? నీ పక్క నుంచి రైలు దూసుకువెళ్తున్న వీడియో చూసి మాకు గుండెలు గుబగుబలాడాయి. ఫిలమెంటు రాలిపోయినంత పనైంది. రైలు పక్కన వున్న నువ్వు మాత్రం.. నాకిలాంటివి మామూలే అని

మిగతా.. 2లో





# రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ? రైతులకు అండగా ఉంటాయి
- జరిగిన పంట నష్టాన్ని ప్రత్యక్షంగా చూశాను
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్
- కేంద్ర మంత్రి ముందు తమ గోడును వెళ్ళబోసుకున్న రైతులు



**కేసరపల్లి,మహానాడు:**

రైతులు ఆత్మ స్థైర్యం కోల్పోవద్దని, ధైర్యంగా ఉండాలని, జరిగిన పంట నష్టం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అండగా ఉంటాయని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రైతులకు హామీ ఇచ్చారు. శుక్రవారం ఉదయం ఆయన గన్నవరం మండలంలోని కేసరపల్లిలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న వరి పంట పొలాలను పరిశీలించి, ఎస్ వి ఎల్ లైలా గ్రీన్ మెడోస్ ప్రవేశ మార్గంలోని తోరణం వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు.

మిగతా.. 2లో



# టీపీసీసీ 'బొమ్మ'పడింది!

**పీసీసీ చీఫ్‌గా బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్**


- ఖరారు చేసిన ఏఐసీసీ
- నెగ్గిన రేవంత్ మాట
- నిజమైన 'మహానాడు' కథనం
- ముందే చెప్పిన 'మహానాడు'

2లో..



మహానాడు
24 Aug 2024 - Page 3
పీసీసీ 'బొమ్మ' పడినట్లే!

# సంక్షోభాన్ని అవకాశంగా
# మలుచుకుంటున్నాం..

- డిజిటల్ సాధికారతను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం
- ప్రజాభిప్రాయం ఆధారంగా మరింత మెరుగైన సేవలు
- పెద్దఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు జరుగుతున్నాయి
- 7,100 మంది రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు
- అంటు వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటున్నాం
- 6 వస్తువుల నిత్యవసర సరుకుల ప్యాకేజీ ప్రతిఒక్కరి హక్కు
- వరద ప్రభావిత ప్రజలు గట్టిగా అడిగి తీసుకోండి
- ఏ పనిచేసినా ఒక పద్ధతి ప్రకారం చేస్తాననే పేరు నాకుంది
- సాయమందించడం సమష్టి బాధ్యత.. ప్రతి ఒక్కరూ ఇందుకు కదలాలి
- వరదలకు ముందు విజయవాడ.. వరదలకు తర్వాత విజయవాడ అనుకునేలా
- విజయవాడను తయారుచేసుకుందాం, ఇందుకు మాస్టర్ ప్లాన్ తయారుచేసి, అమలుచేస్తాం
- ఎన్ని సమస్యలున్నా ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు సర్వశక్తులూ ఒడ్డుతున్నాం
- తప్పుచేసినా కొందరిలో తప్పుచేశామనే బాధలేదు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




10లో




**పదవి పోవడంతో జగన్ డిప్లొమాట్ పాస్‌పోర్టు రద్దు**

10లో



**కేంద్రం ఆదుకోవాలి**

3లో



**దాతృత్వం చాటుకుంటున్న దాతలు... వెల్లువలా విరాళాలు**

7లో



**అధికార మదంతోనే టీడీపీ ఆఫీసుపై దాడి!**

8లో

జనం గుండె చప్పుడు
మహానాడు 2
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024





# యో.. చూసుకోబళ్లా?

(మొదటిపేజీ తరువాయి..)

సంతూర్ మామ్‌లాగా ఎక్స్‌ప్రెషన్ ఇచ్చి నిల్చున్నావ్. అంతేలే, అలిపిరిలో క్లైమోర్ మైన్స్ పేల్చినా చాలా లైట్‌గా తీసుకున్న మొండిఘటానివి నువ్వు.

అయినా గండి పడిన చోట సిట్యుయేషన్ ఎలా వుందో అధికారులు చెబుతారు కదా... నువ్వెందుకు లింగులింగుమంటూ వెళ్ళావ్? నేను వెళ్ళాల్సిందే.. నేను చూడాల్సిందే అంటావ్..

ఇలాంటప్పుడే నిన్ను చూస్తే కోపం వస్తుంది. ముందు నువ్వు సేఫ్‌గా వుండాలి. ఆ తర్వాతే మిగతా విషయాలు!

ఇదిగో బాబాయ్.. నువ్వు మర్యాదగా మేం చెప్పినట్టు వింటావా? లేక భువనమ్మకి చెప్పి నిన్ను కంట్రోల్ చేయించాలా? ఏదో మా పిచ్చిగానీ, నువ్వు ఆమె మాట కూడా




వినేరకం కాదు.

చూడు చంద్రబాబు బాబాయ్... నీ జీవితం నువ్వు ఎప్పుడో జీవించేశావ్.. ఇప్పుడు నువ్వు జీవిస్తున్నది నీ జీవితం కాదు.. మా జీవితం! నీ జీవితం ఇప్పుడు మా జీవితం కాబట్టి, నువ్వు నీ ఇష్టమొచ్చినట్టు వుంటానంటే మేం ఒప్పుకోం.

మన రాష్ట్రం విభజనతో సగం నాశనం అయింది. ఆ దరిద్రుడు మిగతా సగాన్ని కూడా నాశనం చేసి సర్వనాశనం చేసిపారేశాడు. ఇప్పుడు మన రాష్ట్రాన్ని కాపాడేది నువ్వు తప్ప మరెవరూ కాదు.. మాకు నువ్వు తప్ప మరో దిక్కు లేదు.

అందువల్ల నువ్వు నీకోసం కాకపోయినా... మాకోసమైనా రిస్కులు చేయకయ్యా మహానుభావా! నువ్వు ఈ రాష్ట్రాన్ని దారిలో పెట్టాలి. ఆ నీచ, నికృష్టుడైన జగన్ బారి నుంచి మమ్మల్ని కాపాడాలి. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా మార్చాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే



నంబర్‌వన్ రాష్ట్రం కావాలి.. ఇదంతా చేయడానికి... ఇదంతా చూడటానికి..

నువ్వు నిండు నూరేళ్ళు చల్లగా వుండాలి. నీకు దణ్ణం పెడతాం నాయనా.. నీ వయసుకు మించిన సాహసాలు చేయకు.. మాకు టెన్షన్ తెప్పించకు.

ఎందుకంటే, నువ్వు మాకు అపూర్వం.. నువ్వు మాకు అపురూపం.. అంతే!

# సురేష్ సరే.. మిగిలిన వారెక్కడ?

(మొదటిపేజీ తరువాయి..)

వ్యూహాత్మకంగా ఒక ఫోను ఆన్ చేశారని, దానితో పోలీసులు లొకేషన్ ట్రేస్ చేసి అరెస్టు చేసేలా

పకడ్బందీగా వ్యూహరచన చేశారంటున్నారు. అరెస్టును దళితులపై వేధింపులకు వాడుకోవచ్చన్న వ్యూహంతోనే సురేష్ అరెస్టయ్యేలా చూశారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

నిజంగా పోలీసులు నందిగం ఆనుపానులు శోధించి అరెస్టు చేసినట్టయితే, అదే పని మిగిలిన ముద్దాలయిన అప్పిరెడ్డి, అవినాష్, రమేష్ జోగి విషయంలో పాటించి ఎందుకు అరెస్టు చేయలేదని పార్టీ శ్రేణులు నిలదీస్తున్నాయి. ఆ సాంకేతిక పరిజ్ఞానం వారి విషయంలో ఎందుకు అమలు చేయమేదని ప్రశ్నిస్తున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న జోగి రమేష్ ఒక్కడే పరాయి రాష్ట్రానికి పరారయ్యారని, మిగిలిన అవినాష్-అప్పిరెడ్డి విజయవాడ, గుంటూరులో సేఫ్ జోన్‌లనే ఉన్నారని టీడీపీ శ్రే ణులు అనుమానిస్తున్నాయి. అవినాష్‌కు విజయవాడ నుంచి గుడివాడ వరకూ సురక్షిత స్థావరాలు చాలా ఉన్నాయన్న విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

ఇక అప్పిరెడ్డికి గుంటూరులోని టీడీపీ కీలక నేతల మద్దతు ఉందన్న ప్రచారం పార్టీ వర్గాల్లో జరుగుతోంది. అప్పిరెడ్డికి గుంటూరులోని కమ్మ సామాజికవర్గానికి చెందిన పలువురు టీడీపీ నేతలతో వ్యాపార సంబంధాలున్నాయని గుర్తు చేస్తున్నారు. పైగా అదే సామాజికవర్గానికి చెందిన, ఓ రూరల్ పోలీసు అధికారితో అప్పిరెడ్డికి సత్సంబంధాలు న్నాయని చెబుతున్నారు. సదరు అధికారే అప్పిరెడ్డికి ఉప్పందిస్తున్నారని గుంటూరు టీడీపీ నేతలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గత ఎన్నికల్లో కూడా గుంటూరు నేతలు టీడీపీ అభ్యర్థికి మాధవికి సహకరించకుండా, వైసీపీకి పరోక్షంగా సహకరించేలా.. పోలింగ్ రోజు బూత్‌లలో తిరగకుండా, ఇంటికే పరిమితమైన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

ఈ క్రమంలో జరిగిన రెండు కీలక పరిణామాలను సద్వినియోగం చేసుకుని.. దళితకార్డుతో ఆ వర్గాన్ని దరిచేర్చుకోవాలన్న వ్యూహంతో, వైసీపీ సోషల్‌మీడియా సైన్యం రంగంలోకి దిగింది. ఒక మహిళతో రాసలీల సాగిస్తున్న వీడియోతో దొరికిపోయిన ఎమ్మెల్యే ఆదిమూలంపై, టీడీపీ సస్పెన్షన్ వేటు వేసింది. దానితో పార్టీ ప్రతిష్ఠ పెరిగినట్టయింది. ఆ తర్వాత మాజీ ఎంపి నందిగం సురేష్‌ను, పార్టీ ఆఫీసుపై దాడి కేసులో అరెస్టు చేసింది. ఈయనకు హైకోర్టు బెయిల్ నిరాకరించింది. దానితో చట్టప్రకారం పోలీసులు ఆయనను అరెస్టు చేశారు.

అయితే అటు ఆదిమూలం, ఇటు నందిగం ఇద్దరూ దళితులే కావడంతో, వైసీపీ సోషల్‌మీడియా రంగంలోకి దిగింది. కూటమి సర్కారు కేవలం దళితులనే వేధిస్తోందన్న ప్రచారానికి పదునుపెడుతోంది. అదే సమయంలో ఈ కేసులో అగ్రకులాలకు చెందిన అప్పిరెడ్డి, అవనాష్‌ను విడిచిపెట్టి దళితులపైనే వేటు వేస్తోందన్న మరో కులప్రచారానికీ తెరలేపింది. ఈ రెండంచల వ్యూహంతో కులకలం రేపాలన్నదే దాని లక్ష్యంగా స్పష్టమవుతోంది.

ఫలితంగా ఈ ప్రభావం అటు టీడీపీ దళితనేతపైనా స్పష్టంగా కనిపిస్తోంది. అగ్రకులానికి చెందిన అవినాష్, అప్పిరెడ్డిని విడిచిపెట్టి దళితుడైన నందిగం సురేష్‌ను అరెస్టు చేయడం, దళిత ఎమ్మెల్యే ఆదిమూలంపై సస్పెన్ష్ వేటు వేయటం తప్పుడు సంకేతాలకు కారణమవుతోందని పొలిట్ బ్యూరో, మాజీ మంత్రుల స్థాయి నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ సోషల్‌మీడియా ప్రచారానికి టీడీపీ దళిత వర్గాలు ప్రభావమయితే ప్రమాదమని అధిష్ఠానానికి సూచిస్తున్నారు.

అయితే టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ప్రస్తుతం పరారీలో ఉన్న వారంతా పాత్రధారులేనని, అసలు కీలక సూత్రధారి సజ్జల రామకృష్ణారెడ్డి అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ స్పష్టం చేశారు. 'సజ్జలది రాక్షస మనస్తత్వమేకాదు. భయంకరమైన నేరపూరిత మనస్తత్వం కూడా. ఆయనే వారిని పిలిచి జగన్‌ను తిడుతుంటే మీరేం చేయరా అని రెచ్చగొట్టి పార్టీ ఆఫీసుపై దాడికి పురికొల్పారు. అలా చేస్తే జగన్ సంతోషిస్తారని వారిని రెచ్చగొట్టారు. కాబట్టి సజ్జలను అరెస్టు చేస్తే తప్ప ఈ కేసు తేలద'ని స్పష్టం చేశారు. నందిగం సురేష్ అరెస్టవడం కూడా సజ్జల వ్యూహంలో భాగమేనని డొక్కా అనుమానం వ్యక్తం చేశారు.

# రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

(మొదటిపేజీ తరువాయి..)

ముందుగా ఆయన, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, గన్నవరం నియోజకవర్గ శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, రాజమండ్రి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురంధరేశ్వరి, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వై సత్యనారాయణ చౌదరి, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బి రాజశేఖర్, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు లతో కలిసి ముంపు బారిన పడిన పంట పొలాలను పరిశీలించి రైతులతో



ముఖాముఖి మాట్లాడారు.

ఈ క్రమంలో కేసరపల్లి గ్రామానికి చెందిన పలగాని శ్రీనివాసరావు మంత్రి ముందు తన గోడును వెళ్ళబోసుకుంటూ తాను 30 ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ఎంటీయు 1318, ఎంటీయు 1061 వరి రకాలను సాగు చేశానని, అయితే నడుములోతు బుడమేరు వరదతో పంట పూర్తిగా మునిగిపోయి కుళ్ళిపోయిందని వేదనతో వరి దుబ్బులను మంత్రికి చూపించాడు.

సాధారణంగా ఎకరానికి 35 నుంచి 40 బస్తాల దిగుబడి వస్తుందని, పెట్టుబడి పోను ఎకరానికి రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు ఆదాయం వస్తుందని రైతు తెలిపారు. భూయజమానికి ఎకరానికి రూ.15 వేలు కౌలు ముందుగానే చెల్లిస్తామన్నారు. అదేవిధంగా మరో రైతు చదలవాడ కృష్ణారావు మాట్లాడుతూ తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకుని వరి సాగు చేస్తున్నానని, పంట మొత్తం వరదలకు పూర్తిగా నీట మునిగి నష్టపోయానని రోదించాడు. తనకు ఇద్దరు ఆడపిల్లలని, పంటలు నష్టపోయి రోడ్డున పడ్డానని, ఎలాగైనా తమను ఆదుకోవాలని కోరారు. విత్తనాలు, ఎరువులు ఇన్పుట్ సబ్సిడీని అందించాలని కోరారు. మంత్రి రైతును అక్కున చేర్చుకుని అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పిదప జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పంటల నష్టంపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు.

అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా మునిగిపోయి దెబ్బతిన్న పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి నివేదించేందుకు వచ్చానని తెలిపారు.

జిల్లాలో ఎక్కువగా వరి, అరటి, పసుపు, కంద, తమలపాకు, కూరగాయలు తదితర పంటలు తొమ్మిది రోజుల పాటు నీట మునిగి ఎక్కువ మొత్తంలో నష్టం వాటిల్లిందని తెలిపారు.

తానూ రైతు కుటుంబాన్నించి వచ్చానని, రైతు కష్టాలపై అవగాహన ఉందని అన్నారు. పొలాల్లోని నీరు నాలుగైదు రోజుల్లో బయటపోయి ఉంటే పంట దక్కేందుకు అవకాశం ఉండేదని, కానీ 9 రోజుల పాటు పూర్తిగా నీట మునిగి నష్టపోయిన పంటలను ప్రత్యక్షంగా చూశానన్నారు.

వరదల ప్రభావం రైతులపై ప్రత్యక్షంగా పడిందని, దేశ ప్రధానితో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నారని, రైతులు ఆందోళన చెందొద్దని ధైర్యం చెప్పారు.

సొంత భూమి కలిగిన రైతులతో పాటు కౌలు రైతులను ఆదుకునే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంగా అడుగులు ముందుకు వేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న రూ.3,400 కోట్ల ఎస్ డి ఆర్ ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రిలీఫ్ ఫండ్) నిధులతో రైతులకు తాత్కాలిక తక్షణ ఉపశమన చర్యలు తీసుకుంటామన్నారు.

గత ప్రభుత్వం ఫసల్ బీమా యోజన పథకానికి సంబంధించిన ప్రీమియం చెల్లించకపోవడంతో ప్రస్తుతం అందుకు రైతులు పరిహారాన్ని పొందడానికి అవకాశం లేకుండా పోయిందని, దీనిపై తీసుకోవలసిన చర్యలపై రాష్ట్ర ప్రభుత్వంతో ఇప్పటికే చర్చించినట్లు తెలిపారు.

ప్రస్తుత వరద నీరు తగ్గిపోయాక రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఇన్పుట్ సబ్సిడీ అందిస్తామన్నారు. ఇప్పటికే బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న రైతుల విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తామన్నారు. రైతులకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ పథకాలతో రైతులకు కచ్చితంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

కార్యక్రమంలో ముందుగా ఆయన సభ వద్ద రైతులతో ముఖాముఖి మాట్లాడారు. కేసరపల్లి గ్రామానికి చెందిన సీతారామయ్య మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తాను 10 ఎకరాలను కౌలుకు తీసుకొని ఎంటీయు 1318 రకం వరి సాగు చేశానన్నారు. వరి నాట్లు వేసి 60 రోజులు అయిందని, ప్రస్తుతం చేలు చిరుపొట్ట దశలో ఉండగా ఈ లోపు బుడమేరు వరద ముంచెత్తి పంటను పూర్తిగా నాశనం చేసిందని వివరించారు. ఇప్పటికీ ఎకరానికి 25 వేల రూపాయలు ఖర్చు చేశానని, భూయజమానికి ఎకరానికి 15 బస్తాలు లెక్కన కౌలు ముందుగానే చెల్లించాల్సి ఉంటుందని రైతు మంత్రికి తెలిపారు.

అదే గ్రామానికి చెందిన మరో రైతు ఎడ్లపల్లి సాంబశివరావు మాట్లాడుతూ 40 ఎకరాలు కౌలుకు తీసుకుని పత్తి పంట సాగు చేశానన్నారు. బుడమేరు వరదలతో 70 రోజుల పంట పూర్తిగా నీట మునిగి నష్టం వాటిల్లిందని, కౌలు ఎకరానికి రూ.15 వేలు చెల్లిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఎన్ పద్మావతి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ కె శ్రీనివాసరావు, ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ 'బొమ్మ'పడింది!

(సుబ్బు)

నాలుగవ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సీనియర్ నేత బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.

మహేష్‌కుమార్‌గౌడ్‌కే పీసీసీ పట్టాభిషేకం జరగబోతోందంటూ పీసీసీ 'బొమ్మ'పడినట్లే అన్న శీర్షికతో తో ఆగస్టు 24న 'మహానాడు'లో వార్తా కథనం వెలువడిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ కథనాన్ని నిజం చేస్తూ.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ఒక ప్రకటన విడుదల చేశారు.

కాగా మహేష్‌కుమార్ గౌడ్ నియామకంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సామాజికవర్గ సమీకరణ సమతుల్యం పాటించినట్లయింది. ముఖ్యమంత్రిగా రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా దళిత వర్గాలకు చెందిన నేతలను నియమించిన నాయకత్వం.. ఇప్పుడు పీసీసీ చీఫ్‌గా మహేష్‌కుమార్ గౌడ్‌ను నియమించడంతో, అన్ని వర్గాలకు సమన్యాయం చేసినట్టయింది.

తన వారసుడిగా మహేష్‌ను ఎంపిక చేయాలన్న సీఎం,పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సూచనను నాయకత్వం గౌరవించింది. పార్టీ-ప్రభుత్వ సమన్వయం కోసం ఆయన మహేష్‌గౌడ్ వైపు మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. కాగా వివాదరహితుడు, పుట్టు కాంగ్రెస్‌వాది అయిన మహేష్‌కుమార్ గౌడ్ నియామకంపై పార్టీలో హర్షం వ్యక్తమవుతోంది.



బీసీ సామాజిక వర్గానికి చెందిన మహేష్ కుమార్ గౌడ్ ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013, 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు.

ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో తెలిపారు.



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాదిగ, మాంగ్, చమర్ & అనుబంధ కులాల గ్లోబల్ ఇంటలెక్చువల్ ఫోరమ్. ముఖ్యమంత్రిని కలిసిన ఫోరమ్ జాతీయ అధ్యక్షుడు, రిటైర్డ్ IPS కె. బాబు రావు, రిటైర్డ్ IAS అధికారులు కె.రత్న ప్రభ, డాక్టర్ విద్యాసాగర్, తదితరులు.



వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వరద బాధితుల సహాయక చర్యల్లో రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొంటున్నారు. ఉదయం నుంచి ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. రాత్రి 9 గంటలు కావస్తున్నా, వర్షంలోనూ విజయవాడ, బీఆర్టీఎస్ రోడ్డులో దగ్గరుండి ఎమ్.డి.యు. వాహనాల్లో నిత్యావసర సరుకులు నింపి పంపే ప్రక్రియను పరిశీలిస్తున్నారు. ప్రతి వాహనాన్ని స్వయంగా తనిఖీ చేస్తూ అన్ని రకాల సరుకులు ఉన్నాయా? లేదా? చూసి వరద బాధితులకు ఇళ్లకు చేర్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.2కోట్లు విరాళంగా అందించిన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్



సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బీహెచ్ఈఎల్ సీఎండీ కె.సదాశివ మూర్తి, తదితరులు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024

# సీఎం చంద్రబాబుకు 10 లక్షల చెక్కు అందజేసిన కోటంరెడ్డి దంపతులు

- విజయవాడ కలెక్టరేట్ లో ఎన్ బీకే సేవా సమితి తరపున కోటంరెడ్డి ఐదు లక్షలు, కోటంరెడ్డి సంధ్యా మరో ఐదులక్షలు చంద్రబాబుకు అందజేత
- వరద బాధితుల కోసం పాతికేళ్ల యువకుడిలా పనిచేస్తున్నారంటూ కోటంరెడ్డి కితాబు
- మీలాగే అందరూ ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలన్న చంద్రబాబు
- ఆపదలో ఉండే ప్రజలను ఆదుకోవాలనే మీ దంపతులు ఆలోచన నచ్చిందని చంద్రబాబు ప్రశంస



విజయవాడ,మహానాడు:

రాష్ట్ర ప్రజలను తన కుటుంబ సభ్యులుగా భావించే చంద్రబాబు నాయుడు వరద బాధితులకు అండగా ఉండేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ బీ కే సేవా సమితి కన్వీనర్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఆయన పిలుపు మేరకు తన వంతు బాధ్యతగా.. ఎన్ బీకే సేవా సమితి తరపున పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేసినట్లు ఆయన వెల్లడించారు.

విజయవాడలోని కలెక్టరేట్లో చంద్రబాబును కలిసి.. కోటంరెడ్డి, ఆయన సతీమణి సంధ్యారెడ్డి.. పది లక్షల చెక్కును చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారిద్దరిని అభినందించారు. మీలాగే అందరూ ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. మీ ఆలోచన అందరినీ స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రశంసించారు.

పాతికేళ్ల యువకుడిలా మీరు వరద బాధితులకు చేస్తున్న సేవే తమకు స్ఫూర్తి అని కోటంరెడ్డి చంద్రబాబు దగ్గర వ్యాఖ్యానించారు. అనంతరం కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. హుదూద్ లాంటి భారీ విపత్తునే చంద్రబాబు నాయుడు హ్యాండిల్ చేశారని, విజయవాడ వరదలను కూడా సమర్థవంతంగా ఎదుర్కోవడంతో పాటు.. ప్రజలకు అండగా నిలిచారని ఆయన అన్నారు.

వైసీపీ నేతలు చేస్తున్న బురద రాజకీయాన్ని విజయవాడ ప్రజలు అసహ్యించుకుంటున్నారని, వెళ్లిన ప్రతిచోటా ప్రజల నుంచి వారికి నిరసనలు ఎదురవుతున్నాయని కోటంరెడ్డి మండిపడ్డారు. బాలయ్య సేవా సమితి ఆధ్వర్యంలో గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామని, ఇప్పుడు పది లక్షల రూపాయల చెక్కును వరద బాధితుల సహాయార్థం అందించామని అన్నారు.

# దర్శి ప్రభుత్వ ఆస్పత్రికి డా.లక్ష్మి సీటీజీ యంత్ర బహూకరణ

దర్శి, మహానాడు:

దర్శి ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ సమయంలో శిశువుల జీవితాన్ని కాపాడేందుకు సీటీజీ యంత్రాన్ని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) దర్శి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సొంత నిధులతో సమకూర్చారు. ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రిలో వైరల్ జ్వరాలు, కాన్పులకు అవసరమైన వసతులపై ఆమె స్వయంగా పరిశీలించారు. డెలివరీ సమయంలో శిశువుల ప్రాణాలు రక్షించే సీటీజీ యంత్రాన్ని సమకూరుస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం యంత్రాన్ని కొనుగోలు చేసినట్టు త్వరలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుమన్‌కు అందజేయనున్నట్టు తెలిపారు.






# కేంద్రం ఆదుకోవాలి

- తక్షణ సాయం అందించాలి
- ఏపీతో సమానంగా నిధులు కేటాయించాలి
- ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.5438 కోట్ల నష్టం
- విపత్తు నిధుల వినియోగం నిబంధనలు సడలించాలి
- తక్షణ మరమ్మతులు, పనులకు నిర్దేశించిన రేట్లను పెంచాలి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మహానాడు:

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, వరద బీభత్సంతో అపార నష్టం వాటిల్లిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు వివరించారు. రాష్ట్రంలో వరద నష్టం దాదాపు రూ.5,438 కోట్లు ఉంటుందని ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. అన్ని విభాగాలు క్షేత్రస్థాయిలో వాస్తవ నష్టం వివరాలు సేకరిస్తున్నాయని, సమగ్రంగా అంచనాలు వేసిన తర్వాత ఈ నష్టం మరింత పెరిగే అవకాశముందని వివరించారు.



వరద ప్రభావిత ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని పరిశీలించేందుకు రాష్ట్రానికి వచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సచివాలయంలో సమావేశమ య్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి సీఎం వెంట ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు వివిధ విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఇటీవలి భారీ వర్షాలతో వాటిల్లిన వరద నష్టపు తీవ్రతను ముఖ్యమంత్రి వివరించారు. ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేటతో పాటు పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెంటీమీటర్ల వరకు వర్షం కురిసిందని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీ ప్రాణ నష్టం తప్పిందని, కానీ వరద నష్టం భారీగా జరిగిందని సీఎం వివరించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని దృశ్యాలను సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో పాటు ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర మంత్రులకు చూపించారు.

ఒకే రోజులో అంచనాకు మించిన వర్షం పడటంతో ప్రధాన రహదారులతో పాటు రోడ్లు, ఇండ్లు, బ్రిడ్జిలు చాలాచోట్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని వివరించారు. మహబూబాబాద్ జిల్లాలో వరదలో కట్ట కొట్టుకుపోవటంతో వేలాడుతున్న రైల్వే ట్రాక్ పరిస్థితిని, రైళ్ల రాకపోకలు నిలిచిపోయిన వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు.

వరద ప్రభావిత జిల్లాల్లోని గ్రామాల్లో బాధిత కుటుంబాలు కోలుకోలేని విధంగా నష్టపోయారని, ఇప్పటికీ ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని సీఎం చెప్పారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున వరద బాధిత కుటుంబాలకు రూ.10 వేలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు వివరించారు.

తెగిన చెరువులు, కుంటలు, దెబ్బతిన్న రోడ్లు, వంతెనల తాత్కాలిక మరమ్మతులకు కేంద్ర ప్రభుత్వం తక్షణ సాయం అందించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. వీటిని శాశ్వతంగా పునరుద్ధరించే పనులకు తగినన్ని నిధులు కేటాయించాలని కోరారు. విపత్తు నిధులను రాష్ట్రాలకు విడుదల చేసే విషయంలో ఇప్పుడు అమల్లో ఉన్న నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సడలించాలని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో 50 శాతం ఉపయోగిస్తే.. ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకునేలా గతంలో రాష్ట్రాలకు వెసులుబాటు ఉండేది. 2021 వరకు ఇదే విధానం అమల్లో ఉంది.

ఇప్పుడు వంద శాతం ఎస్డీఆర్ఎఫ్ నిధులు రాష్ట్రాలు వినియోగిస్తేనే, శాశ్వత మరమ్మతు పనులకు ఎన్డీఆర్ఎఫ్ నిధులు వాడుకోవాలనే నిబంధన విధించారు. గతంలో ఉన్నట్లుగా ఈ నిబంధనను సడలించాలని ముఖ్యమంత్రి కోరారు.

వరద బాధిత ప్రాంతాల్లో తక్షణ మరమ్మతులకు, శాశ్వత పునరుద్ధరణ పనులకు అంశాల వారీగా నిర్దేశించిన యూనిట్ రేట్లను కూడా పెంచాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వరదలతో దెబ్బతిన్న చెర్వులు, కుంటల తక్షణ మరమ్మతులకు కనీసం రూ.60 కోట్లు అవసరమవుతాయని, ఇప్పుడున్న నిర్ణీత రేట్ల ప్రకారం రూ.4 కోట్లు కూడా విడుదల చేసే పరిస్థితి లేదని అధికారులు వివరించారు.

ఆంధ్రప్రదేశ్ లోనూ భారీ నష్టం జరిగిందని, రాష్ట్రంలో ఎక్కువగా వరద నష్టం సంభవించిన ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలు ఏపీకి సమీపంలోనే ఉన్నాయని, అందుకే ఏపీకి ఎలా సాయం అందిస్తారో అదే తీరుగా తెలంగాణకూ కేంద్ర ప్రభుత్వం సాయం అందించాలని ముఖ్యమంత్రి కోరారు. రెండు తెలుగు రాష్ట్రాలలో జరిగిన వరద నష్టాన్ని ఒకే తీరుగా చూడాలని అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు ఆపదలో ఉన్న ప్రజలకు సాయం చేసే విషయంలో పార్టీలు, రాజకీయాలకు తావు లేదని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. కలిసికట్టుగా బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సి ఉంటుందని అన్నారు.

# ఈ దుర్మార్గానికి నువ్వు కారణం కాదా జగన్?

- అంతా నేనే కట్టానంటూ సొల్లు కబుర్లు చెబుతావా?
- వైసీపీ నేతలు బుడమేరు అంతా ఆక్రమణలు చేసి, పందికొక్కుల్లా పంచుకుతున్నారు
- తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా



మైలవరం,మహానాడు:

ఐదేళ్ల వైసీపీ పాలనలో పనులు నిలుపుదల చేసి, ఇవాళ వరదలకు కారణమయ్యారు... ఈ దుర్మార్గానికి నువ్వు (జగన్) కారణం కాదా? అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నిలదీశారు.

శుక్రవారం ఎన్టీఆర్ జిల్లా, మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ కవులూరు (శాంతి నగర్) వద్ద బుడమేరు కాలువ గండ్లను పూడ్చే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ఇంత నష్టం జరిగింది నీ తప్పుడు నిర్ణయాల వల్లే కాదా? నీ అహంకార పూరిత నిర్ణయాల వల్లే కాదా? నీ మూర?పు నిర్ణయాల వల్లే కాదా? ప్రజలు ఏం పాపం చేశారని జరిగే పనులను ఆపేశావ్? అంటూ వైసీపీ పార్టీ నేతలు, జగన్, ధ్వజమెత్తారు.

జగన్ రెడ్డి కల్లబొల్లి ఏడుపులు ఏడుస్తూ.. విజయవాడ వచ్చి మాయ మాటలు చెప్తున్నాడన్నారు. బుడమేరు గేట్లు ఎవరో వచ్చి ఎత్తేసి పారిపోయారని..? అని జగన్ ఏదేదో మాట్లాడుతున్నారన్నారు. విజయవాడ మహానగరంలో బుడమేరు ఛానల్ మొత్తం ఆక్రమణలు చేసి, బిల్డింగులు మీద బిల్డింగులు కట్టి లక్షల రూపాయలకు వైసీపీ నేతలు అమ్మేసారని ఆరోపించారు. 2019 ఎన్నికల్లో సైకో ప్రభుత్వం వచ్చింది.. పనులు ఆగాయన్నారు.

విజయవాడ కరకట్ట గోడలు నువ్వు నిర్మాణం చేశావా? చంద్రబాబు ప్రభుత్వం నాడు 2.3 కిలోమీటర్ల మేర కరకట్ట గోడ నిర్మించింది. వందల కోట్లతో ఆ నిర్మాణం చేపట్టామని గుర్తు చేసారు. వైసీపీ ప్రభుత్వంలో టీడీపీ నేతలు ధర్నాలు చేస్తే మళ్లీ పనులు ప్రారంభించారన్నారు. గత ప్రభుత్వాలు రిటైనింగ్ వాల్ గురించి పట్టించుకోకపోతే చంద్రబాబు శ్రీకారం చుట్టారు. కానీ నువ్వు... అంతా నేనే కట్టానంటూ సొల్లు కబుర్లు చెబుతావా?" అంటూ ఉమా నిప్పులు చెరిగారు.

స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబే జిల్లా కలెక్టరేట్ లో బస చేసి యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్నారని ఉమా వివరించారు. జేసీబీ పైనే 22 కిలోమీటర్లు ప్రయాణం చేసి బాధితులకు ధైర్యం చెప్పారని వెల్లడించారు. బుడమేరు శాశ్వత పరిష్కారానికి సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు నాయుడు ఏరియల్ సర్వే

విజయవాడ, మహానాడు:

విజయవాడను ముంచి, శోకసంద్రంలోకి నెట్టేసిన బుడమేరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం హెలికాప్టర్ సాయంతో పరిశీలించారు. ఆ వివరాలు..

బుడమేరు కట్ట తెగిన ప్రాంతాన్ని హెలికాప్టర్‌లో ఏరియల్ విజిట్ ద్వారా పరిశీలన.

బుడమేరు ఏ ఏ ప్రాంతాల మీదుగా ప్రవహించి కొల్లేరు సరస్సులో కలుస్తుందో పరిశీలన.

బుడమేరు ఎక్కడ ఎక్కడ ఆక్రమణలకు గురైందో నిశితంగా పరిశీలించిన సీఎం.

బుడమేరుకు పడిన గండ్లు, గండ్లు పూడ్చే పనుల పరిశీలించిన చంద్రబాబు

కొల్లేరు చుట్టూ ఉన్న గ్రామాల స్థితిని పరిశీలించిన సీఎం

ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణానది ప్రవాహాలను



పరిశీలించిన చంద్రబాబు.

కృష్ణా నది సముంద్రంలో కలిసే హంసల దీవి ప్రాంతాన్ని, కృష్ణానది లంక గ్రామాలను పరిశీలించిన సీఎం.

# కేంద్రం నుంచి దీర్ఘకాలిక సాయం

- రాష్ట్రం కష్టకాలంలో ఉంది, ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు
- ఇటువంటప్పుడు రాజకీయాలు అవసరమా?
- వైసీపీ ప్రభుత్వ హయాంలో బుడమేరును పట్టించుకోలేదు
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి
- బీడీసీ గండ్లు పూడ్చివేత పనులను పరి శీలించిన మంత్రి నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



కొండపల్లి,మహానాడు:

ఏపీకి ప్రకృతి విపత్తు వల్ల కలిగిన నష్టం అంచనా వేసిన తర్వాత కేంద్రం నుంచి తక్షణ సాయంతో పాటు దీర్ఘకాలిక సాయం కూడా అందిస్తామని, కేంద్రానికి రాష్ట్రానికి వారధులుగా మేము పనిచేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. కొండపల్లి శాంతినగర్–కవులూరు గ్రామాల మధ్య బుడమేరు మళ్లింపు కాల్వకు పడిన గండ్ల పూడ్చివేత పనులను ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ , ఎన్డీఏ మహాకూటమి నేతలు శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ.. విజయవాడ నగరం, మైలవరం నియోజకవర్గానికి ఇప్పుడు జరిగిన నష్టం ఇంతకు ముందెన్నడూ చూడలేదన్నారు. బుడమేరు మళ్లింపు కాలువకు మూడు చోట్ల భారీ గండ్లు పడ్డాయన్నారు. మరోవైపు కూడా గండ్లు పడ్డాయన్నారు. అందువల్ల విజయవాడ నగరం వరద నీటితో మునిగిందన్నారు. పంట నష్టం కూడా భారీగా జరిగిందన్నారు.

జక్కంపూడిలో ఎలక్ట్రిక్, ఎలక్ట్రానిక్ పరికరాలు, వాహనాలు, తోపుడుబండ్లు అన్ని నీటిపై తేలియాడుతున్నాయన్నారు. ప్రజలు నీటిలో నానుతూ నరకం చూస్తున్నారన్నారు. ఈ సందర్భంలో రాజకీయాలు కాదని, రాష్ట్రం తిరిగి ఎలా కోలుకోవాలా? అనే విషయంపై ఆలోచించాలని ప్రతిపక్షాలకు సూచించారు. నిన్న పర్యటనకు విచ్చేసిన కేంద్ర మంత్రి చౌహాన్, జరిగిన నష్టాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోడీ దృష్టికి తీసుకు వెళ్తారని వెల్లడించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బుడమేరు ఆధునీకీకరణ పనులను పట్టించుకోకపోవడం వల్లే ప్రస్తుతం ఇంత భారీ నష్టం జరిగిందన్నారు.

విపక్షాలకు బుద్ధి, జ్ఞానం లేదు: ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసం మునుగుతుందనే ఉద్దేశంతోనే విజయవాడ నగరాన్ని ముంచారని జగన్మోహనరెడ్డి చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. వెలగలేరు హెడ్ రెగ్యులేటర్ గేట్లు ఎత్తడం వల్లనే విజయవాడ నగరం మునిగిందని ప్రచారం చేస్తున్నారని, గేట్లు మూసి వున్నా ఇప్పటికీ వరదప్రవాహం ఉందన్నారు.

భారీ వర్షపాతం, కృష్ణానదికి ఎగువ నుంచి వచ్చిన వరదలు, బుడమేరుకు భారీగా గండ్లు పడిన కారణంగానే వరదనీరు బెజవాడను ముంచిందన్నారు. గండ్లు పూడ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టామన్నారు. మూడు రోజుల నుంచి మంత్రి నిమ్మల రామానాయుడు గారు వర్షంలో తడుస్తూ గండ్లు పూడ్చివేత పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని ఇప్పటికే రెండు భారీ గండ్లు పూడ్చివేసినట్లు పేర్కొన్నారు. మరో అత్యంత భారీ గండిని పూడ్చుతున్నామన్నారు.

ఇవన్నీ వదిలిపెట్టి సాక్షి మీడియా విషపు రాతలు, కల్పిత కథనాలు ప్రచారం చేస్తోందనన్నారు. దేశానికి టెర్రరిజం వల్ల జరిగే నష్టం కంటే సాక్షి దినపత్రిక, సాక్షి ఛానెల్ వల్ల సమాజానికి జరిగే కీడు ఎక్కువనన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వరద బాధితులకు భోజనాలు పెడితే కనీసం ఆ సొమ్మును ఒక రూపాయి కూడా ఇప్పటికీ చెల్లించలేదన్నారు.

ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం వరదల్లో మృతి చెందిన వారికి 48 గంటల్లోనే లక్షల రూపాయల ఆర్థిక సాయం మంజూరు చేసిందన్నారు. వరద బాధితులకు ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు సమస్తం ఇళ్లకు చేరవేస్తున్నామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబునాయుడు నిబద్ధతకు, దార్శనికతకు ఇది నిదర్శనం అన్నారు.దయచేసి బ్లూ మీడియా చెప్పే కల్పితాలను నమ్మవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ) , బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి నూతలపాటి బాల కోటేశ్వరరావు (బాల) తదితరులు పాల్గొన్నారు.

4
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024

# సహాయక చర్యలు పర్యవేక్షించిన ఎమ్మెల్యే వసంత

- వరద బాధితులకు కొనసాగుతున్న సహాయక చర్యలు
- గొల్లపూడిలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారి కార్యాలయం నుంచి భారీగా ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు, రొట్టెలు కొవ్వొత్తులు, పెట్టెలు పంపిణీ.

**విజయవాడ రూరల్,మహానాడు:**

వరద బాధితులకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాద్ గారు స్వయంగా ఈ సహాయ చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. వరుసగా ఆరో రోజు శుక్రవారం నాడు మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా నిరాశ్రయులైన వరద బాధితులకు ఆహారం, తాగు నీరు, పాలప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.

విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలోని వరద బాధితులకు 30 వేల పాల ప్యాకెట్లు, 60 వేల వాటర్ బాటిల్స్, 10 వేల అల్పాహార ప్యాకెట్లను శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు.విజయవాడ రూరల్ మండలంలోని మిగిలిన వరద బాధిత గ్రామాల ప్రజలకు 26 వేలు అల్పాహార ప్యాకెట్లు, 10 వేల పాలప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, రెడ్డిగూడెం, జి.కొండూరు మండలాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లోని నిరాశ్రయులకు 15 వేల పాలప్యాకెట్లు, 5వేల బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఇవికాక మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేలు



మధ్యాహ్న భోజనం ప్యాకెట్లు, 70 వేల కొవ్వొత్తులు, 10 వేల అగ్గిపెట్టెలు, 1200 రొట్టెలు పంపిణీ చేశారు.

వీటన్నింటినీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలకుండా చర్యలు

- మంత్రి కొలుసుపార్ధ సారథి

**విజయవాడ, మహానాడు:**

వరద ప్రభావిత ప్రాంతాల్లో శానిటేషన్ నిరంతరం జరగాలని, కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలని, వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసుపార్ధ సారథి ఆదేశించారు. విజయవాడలోని 32, 52 డివిజన్లలో శుక్రవారం ఆయన పర్యటించి బాధితులకు ఆహారం పాలు పంపిణీ చేశారు. అలాగే ఫైర్ ఇంజిన్ నీటితో పరిసరాలను శుభ్రం చేసే పనులను పరిశీలించారు.

వ్యాధులు ప్రబలకుండా మందులు, ఇతర మెడికల్ కిట్లతో వైద్య బృందాలు సిద్ధంగా ఉండాలని వైద్య అధికాలను ఆదేశించారు. బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వరదల కారణంగా కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఇప్పటికి వరద నీటిలో ఉన్న కాలనీలలో నీటిని



బయటకు పంపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అమరావతి కాలనీ, సుందరమ్మ దిబ్బ, ఊర్మిలా నగర్ ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు ప్రభుత్వం ఆండగా ఉంటుందని భరోసానిచ్చారు.





# వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

- ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ


**సత్తెనపల్లి, మహానాడు:**

వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ భరోసా ఇచ్చారు. 15వ డివిజన్ గాంధీ కాలనీలో యద్ధ ప్రాతిపదికన జరుగుతున్న వరద సహాయక చర్యలు ఎమ్మెల్యే శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితుల వద్దకు వెళ్ళి నిత్యావసర సరుకులు సరఫరా చేసి, ధైర్యం చెప్పారు.






**వరద ప్రభావిత ప్రాంతాలలో ఉచితంగా పంపిణీ చేసే నిత్యావసర సరుకులతో విజయవాడ బి. ఆర్. టి. ఎస్. రోడ్డు నుంచిసిద్ధంగా ఉన్న వాహనాలు. మొత్తం 1200 వాహనాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఈ-పోస్ విధానంలో పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డు లేనివారికి ఆధార్ కార్డు ఆధారంగా సరుకులు పంపిణీ చేస్తారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ఉచిత పంపిణీ చేయనున్నారు.**







# ఆపత్కాలంలో ప్రజలకు అండగా ప్రభుత్వం

- ప్రతి బాధిత కుటుంబానికీ నిత్యావసర సరుకుల కిట్టు
- బాధితుల కష్టాన్ని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నం ఇది
- నిత్యావసరాలను ఇంటింటికీ చేర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- రేషన్, ఆధార్ కార్డులు లేకున్నా వివరాలు నమోదు చేసుకుని పంపిణీ
- ఉచిత సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ, మహానాడు:**

'గతంలో ఎన్నడూ లేని విధంగా కృష్ణా నది ఉగ్రరూపం దాల్చి విజయవాడ నగరం, పరిసర ప్రాంతాలకు అపార నష్టం కలిగించింది. అంతటి విపత్తును ప్రభుత్వపరంగా నిర్విరామంగా సహాయక చర్యలు నిర్వహిస్తున్నాం. ప్రజలంతా సమష్టిగా, సమర్థంగా ఎదుర్కొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల్లో ధైర్యం, భరోసా నింపేందుకు ప్రభుత్వం తరఫున ఉచితంగా నిత్యావసర సరుకులు అందజేసే కార్యక్రమం చేపట్టాం' అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ సంయుక్తంగా ఈ నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. కష్టకాలంలో ప్రభుత్వం మీ వెంటుందన్న భరోసా కల్పించేందుకు, ప్రజల బాధని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నం ఇదని అన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సాధారణ జీవన స్థితికి చేర్చే క్రమంలో ప్రభుత్వం తరఫు చేస్తున్న చిన్న కార్యక్రమం ఇదని తెలిపారు. శుక్రవారం విజయవాడలోని బీఆర్టీఎస్ రోడ్డులోని అధిక వర్షాలు, వరదలతో అతలాకుతలమైన ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉచిత నిత్యావసర సరకులను ఇంటింటికీ పంపిణీ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో కలిసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా మనోహర్ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ఎంతో మంది పౌరులు సేవా భావంతో ఈ ప్రాంతంలో కార్యక్రమాలు చేపట్టారు. ప్రజలు అర్థం చేసుకుని ప్రభుత్వంతో సహకరించారు. ప్రభుత్వం తరఫున చేపట్టిన సహాయక కార్యక్రమాల్లో భాగంగా బాధిత కుటుంబాలకు 25 కేజీల బియ్యం, కేజీ చొప్పున పంచదార, కందిపప్పు, వంటనూనె, రెండు కేజీల చొప్పున ఉల్లిపాయలు, బంగాళ దుంపలు సరఫరా చేయాలని నిర్ణయించాం. వీటితో పాటు మున్సిపల్ శాఖ నుంచి వచ్చిన మరికొన్ని ఐటమ్స్ ప్రజలకు అందచేస్తున్నాం. 1100 రేషన్ పంపిణీ వాహనాల ద్వారా అనేక జిల్లాల నుంచి యంత్రాంగం కదిలి వచ్చి ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటుంది. ఈ ఒక్క రోజులోనే 70 వేల మంది బాధితులకు ఉచిత నిత్యావసర సరుకులు అందేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ ఉచిత కిట్లు వరద ప్రభావిత



ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ, ప్రతి పౌరుడికీ అందేలా ఏర్పాట్లు చేశాం. ఏ ఒక్క బాధితుడు మాకు సహాయం అందలేదు అన్న భావన కలగకుండా అధికారులు జాగ్రత్తలు పాటించాలి.

వరదల కారణంగా ప్రజలు పడిన కష్టాన్ని, బాధని తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నం. వివిధ జిల్లాల నుంచి 400 లారీల్లో సరుకులు తెప్పించాం. రేషన్ కార్డు, ఆధార్ కార్డులు లేని వారికి కూడా మొబైల్ నంబర్, వివరాలు నమోదు చేసుకుని కిట్లు పంపిణీ చేయాలని ఆదేశించాం. ఈ కార్యక్రమానికి కూటమి పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు, సామాజిక కార్యకర్తలు సహకరించాలని కోరుతున్నాం. పండుగ పూట కూడా పంపిణీ కార్యక్రమం కొనసాగుతుంద"ని అన్నారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ ముఖ్యకార్యదర్శి వీరపాండ్యన్, ఆహార పౌరసరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ప్రతి వాహనం తనిఖీ చేసి..

అంతకు ముందు వరద ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీకి సిద్ధంగా ఉంచిన నిత్యావసర సరుకుల వాహనాలను మనోహర్ తనిఖీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కిట్లలో వస్తువులు అన్నీ ఉన్నాయా లేదా అని లోడ్ చేసిన ప్రతి వాహనంలో చెక్ చేశారు. ప్రతి వస్తువు ప్రజలకు చేరే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని వాహన డ్రైవర్లకు, సిబ్బందిని ఆదేశించారు.

### డ్వాక్రా మహిళల సేవలు అభినందనీయం

గొల్లపూడి మార్కెట్ యార్డులో నిత్యావసర సరుకుల ప్యాకింగ్ ప్రక్రియను నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా సంఘాల సభ్యురాళ్ళు స్వచ్ఛందంగా ఇక్కడకు వచ్చి సేవలు చేస్తున్నారు. నిత్యావసర సరుకుల ప్యాకింగ్ చేయడం వారంతా పాలుపంచుకున్నారు. నాదెండ్ల మనోహర్ ఆ ప్రక్రియను పరిశీలించారు. ఈ విపత్తు సమయంలో డ్వాక్రా మహిళలు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.

# అవివేకంతోనే జగన్ అర్థంపర్థం లేని ఆరోపణలు

- రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్

**అమరావతి, మహానాడు:**

ఐదేళ్ల పాలనలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి అరాచక పాలన సాగించిన జగన్మోహన్ రెడ్డి విపత్తు సమయంలో కూడా అవివేకంతో అర్థం పర్థం లేని ఆరోపణలను చేస్తుండటం తనలోని సైకోతత్వాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నారని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మండిపడ్డారు. ముంపునకు గురై తీవ్ర నష్టాన్ని చవిచూసిన బాధితులందరిని ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. శుక్రవారం అజిత్ సింగ్ నగర్ లో వరద బీభత్సంతో ఐదో రోజు కూడా ఇంకా నీట మునిగిన ప్రాంతాల్లో మంత్రి ఫరూక్ మోకాటి లోతు నీళ్లలో పర్యటించారు. ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఫారూక్ షుబ్లీ, ఇతర ముఖ్య నాయకులతో కలిసి మంత్రి పర్యటించారు. అజిత్ సింగ్ నగర్, దాబ కొట్ల రోడ్డు, ముస్తఫా మస్జిద్ వీధి, తదితర ప్రాంతాల్లోని బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కొన్ని ప్రాంతాల్లో వరద నీరు ఎక్కువగా ఉండడంతో ట్రాక్టర్ పై ప్రయాణించి మంత్రి ఫరూక్ పరిశీలించారు.

వరద ముంపు ప్రాంతాల్లో మంచినీళ్ల బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు తదితర నిత్యావసరాలను మంత్రి పంపిణీ చేశారు. ముంపునకు గురికావడంతో ముస్తఫా మస్జీదులో పంపింగ్ మోటర్ కాలిపోయిందని, మైక్ ఆడియో ఎక్విప్మెంట్ పూర్తిగా దెబ్బతినిందని, ప్రేయర్ మ్యాట్లు దెబ్బతిన్నాయని మస్జిద్ నిర్వాహకులు మంత్రి ఫరూక్‌కు తెలుపుతూ ఆదుకోవాలని కోరారు. ఈ విషయంపై మంత్రి ఫరూక్ ముంపు ప్రాంతాలలో ఉన్న మస్జిద్ లలో డ్యామేజీలు, వివిధ వివిధ రకాల నష్టాలపై మస్జిదుల వారీగా నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని వక్ఫ్ బోర్డు సీఈఓను ఆదేశించారు. నివేదికను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్లి తదుపరి చర్యలను మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా తీసుకుంటామని మంత్రి ఫరూక్ వెల్లడించారు. తనను కలిసిన మీడియాతో మంత్రి ఫరూక్ మాట్లాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో నిద్రాహారాలు మాని మంత్రివర్గంతో పాటు అధికార యంత్రాంగం వరద బాధితులను ఆదుకునేందుకు తక్షణ చర్యల్లో భాగంగా యుద్ధ ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో పనులు నిర్వహిస్తుంటే వైసీపీ నాయకులు బురదజల్లేందుకు ప్రయత్నిస్తుండడం చూసి రాష్ట్ర



ప్రజలంతా సైకో వైసీపీ నాయకుల తీరును చూసి అసహ్యించుకుంటున్నారని విమర్శించారు.

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముంపు ప్రాంతాల్లో పర్యటించడం లేదని విమర్శిస్తున్న వైసీపీ నాయకులకు పవన్ కల్యాణ్ సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. ఏ కారణంతో పర్యటించలేదు.. తాను పర్యటిస్తే వచ్చే ఇబ్బందులపై బాధ్యత కలిగిన నాయకుడిగా వరద సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆదేశాలు జారీ చేస్తున్న విషయాన్ని వైసీపీ నాయకులు చూస్తుండకపోవడం, పదేపదే పవన్‌పై ఆరోపణలు చేస్తుండడం అర్ధరహితమని ఫరూక్ అన్నారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా విజయవాడ ప్రాంతం వరద బీభత్స తాకిడికి అతలాకుతలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క వరద బాధితులని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. వరద బీభత్స నష్టాన్ని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌తో పాటు, కేంద్ర ప్రత్యేకబృందం పరిశీలించిందని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని ప్రభుత్వ శాఖల వారిగా పూర్తి వరద నష్టాన్ని అంచనా వేసి సీఎం చంద్రబాబు నేతృత్వంలో కేంద్రం దృష్టికి తీసుకువెళుతుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పురపాలక శాఖ మంత్రి నారాయణలతో మంత్రి ఫరూక్ సమావేశమయ్యారు. బుడమేరు వరద ముంపు ప్రాంతాల్లో పరిస్థితి, క్షేత్రస్థాయిలో వరద సహాయక చర్యలు తదితర అంశాలపై ఫరూక్ చర్చించారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com




డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024



## మూడో గండి పూడ్చివేత పనులు ప్రారంభం

**విజయవాడ, మహానాడు:**

బుడమేరు గండ్ల పూడ్చివేత పనులు శరవేగంగా సాగుతున్నాయి. మంత్రులు లోకేష్, నిమ్మల రామానాయుడు సారథ్యంలో రెండు గండ్లు పూడ్చివేత పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. మూడో గండి పనులు ప్రారంభమయ్యాయి. మంత్రి లోకేష్ డ్రోన్ లైవ్ ద్వారా సూచనలు ఇస్తూ పనులను పర్యవేక్షిస్తున్నారు. గండ్ల పూడ్చివేత పురోగతిపై మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవికుమార్ లతో కలిసి కమాండ్ కంట్రోల్ నుంచి లోకేష్ సమీక్షిస్తున్నారు.

### విరాళాలు

వరద బాధితులను ఆదుకునేందుకు దాతల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. తెనాలికి చెందిన బొమ్మినేని హాస్పిటల్ అధినేత బొమ్మినేని దుర్గారాణి రూ.15 లక్షలు, కాటూరి మెడికల్ కాలేజ్ యాజమాన్యం సిబ్బంది కలిపి రూ.10 లక్షలు, విజయవాడకు చెందిన ప్రముఖ ఎన్నారై డాక్టర్ శోభ ఆర్ పొదిల రూ. 10 లక్షలు, బీజేపీ సీనియర్ నేత పాతూరి నాగభూషణం సోదరుడు శ్రీనివాస్ రూ.5 లక్షలు, యలమంచిలి అరుణ రూ.2,02,000, ఎం.మాధురీ లత రూ.1.5 లక్షలు, పాతూరి మధుసూదన్ రావు రూ. లక్ష, కోట వెంకట భాస్కరరావు రూ. 50 వేలు, వి.రామారావు రూ.10 వేలు, సాయి ఫేస్ స్కాన్ సెంటర్ యజమాని అన్నపూర్ణ రూ. 25 వేలు, ప్రభుకుమారి రూ. 20 వేలు, కవిత రూ. 5 వేలు మంత్రి లోకేష్‌కు అందించారు. వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన దాతలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి కాలంలోనే మరమ్మతు చేయకనే ఈ విపత్తు

**(టి. లక్ష్మీనారాయణ)**

కృష్ణా డెల్టా వ్యవస్థలో అంతర్భాగమైన ఏలూరు కాలువను ఎనికేపాడు వద్ద బుడమేరు సొరంగ మార్గంలో దాటుతుంది. ఆ సొరంగ మార్గం సగానికి సగం మూసుకుపోయిందని, వరద ప్రవాహం ఏడెనిమిది వేల క్యూసెక్కులకు మించిలేదని ఒక ఇంజనీర్ నాకు చెప్పడంతో అక్కడికి వెళ్ళి చూడాలనుకొన్నాను.



నేను, గోపాలకృష్ణగారు అక్కడికి వెళ్ళడానికి ప్రయత్నించాం. బోటులో బుడమేరు వరద నీటిలో ఒక గట్టు నుండి మరొక గట్టు వరకు వెళ్ళాం. వరద నీరు చుట్టుముట్టి ఉండడంతో బుడమేరు సొరంగం మార్గం ద్వారా ఏలూరు కాలువను దాటే స్థలానికి వెళ్ళే అవకాశం ప్రస్తుతానికిలేదని స్థానికులు చెప్పారు. విధిలేని పరిస్థితుల్లో వెనుదిరిగివచ్చేశాం.

బుడమేరు మళ్లింపు కాలువ / పోలవరం కుడి కాలువను 37,500 క్యూసెక్కుల ప్రవాహ సామర్థ్యంతో విస్తరణ పనులను పూర్తి చేసి ఉంటే కవులూరు – శాంతిపురం గ్రామాల సమీపంలో ఆ కాలువకు గండ్లు పడకుండా నివారించి ఉండవచ్చు! విజయవాడకు వరద ముప్పు వాటిల్లేది కాదు.

బుడమేరు సహజ ప్రవాహ మార్గాన్ని, మరీ ప్రత్యేకంగా ప్రభుత్వం 2011లోనే రూపొందించి, పాక్షికంగా అమలు చేసిన ఎనికేపాడు నుండి కొల్లేరు వరకు 50.60 కి.మీ. ఆధునికీకరణ పథకాన్ని అమలు చేసి ఉంటే పరిస్థితి వేరుగా ఉండేది. అందులో భాగంగా మొదటి రీచ్‌లో 62 మీటర్ల వెడల్పు – 4.063 – 4.761 మీ. లోతు, రెండవ రీచ్ లో 110 మీటర్లు వెడల్పు – 4.802 – 2.584 మీ. లోతు, మూడవ రీచ్ లో 180 మీటర్ల వెడల్పు – 2.620 మీ. లోతుతో వరద కాలువను కొల్లేరు సరస్సు వరకు విస్తరించి, బుడమేరు వరద ప్రవాహ మార్గంలో అడ్డంకులను తొలగించే మరమ్మతు పనులను వేసవికాలంలోనే ప్రభుత్వం చేసి ఉంటే బుడమేరు వరద ముప్పు నుండి విజయవాడ నగర ప్రజలు రక్షించబడేవారు.

## భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు

- **లీటర్‌కు 4 నుంచి 6 రూపాయలు తగ్గింపు?**

**న్యూఢిల్లీ, మహానాడు:**

పెట్రోల్, డీజిల్ ధరలను దేశ వ్యాప్తంగా తగ్గించాలని కేంద్రం ప్లాన్ చేస్తోంది. కాగా, చమురు ధరలు ఈ ఏడాది జనవరి నుంచి కనిష్ట స్థాయికి పడిపోయాయి. దీంతోనే పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే, మార్కెట్‌లో ముడిచమురు ధరలు క్రమంగా తగ్గుతున్న సంగతి తెలిసిందే. గత 10 ఏళ్లలో జూన్ 2022లో గరిష్ఠంగా బ్యారెల్ ధర 115 డాలర్లుగా రికార్డైంది. ప్రస్తుతం 70 డాలర్లకు చేరింది.

అయితే, ముడి చమురు ధరలు గరిష్ఠ స్థాయికి చేరినప్పుడు పెట్రోల్, డీజిల్ రేట్లను ప్రభుత్వం పెంచింది. చమురుశుద్ధి కంపెనీలకు నష్టాలు వస్తాయనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలా చేస్తోంది. అయితే, ముడి చమురు ధరలు తగ్గినప్పుడు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రానున్న తరుణంలో పెట్రోల్, డీజిల్ రేట్లను తగ్గించేందుకు కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో లీటర్‌కు 4 నుంచి 6 రూపాయలు తగ్గించనున్నట్లు చెబుతున్నారు.

### గ్రామీణ రహదారుల పునరుద్ధరణ కోసం

## రూ.24 కోట్లు మంజూరు

- **మంత్రి సీతక్క**

**హైదరాబాద్,మహానాడు:**



రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో చెరువులు, కుంటలు, వాగులు ఇతర జలాశయాలపై నిర్మించిన అక్రమ కట్టడాలను గుర్తించి, వాటి పూర్తి వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, నీటిసరఫరాల శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలోని గ్రామీణ రహదారుల పునరుద్ధరణ కోసం తక్షణావసరంగా రూ.24 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఆమె సచివాలయంలో తమ శాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, కమిషనర్ అనితా రామచంద్రన్‌లతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన అనంతరం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ "రాష్ట్రంలో వరదలకు రికార్డు వర్షపాతంతోపాటు కబ్జాలే కారణం. జిల్లా పంచాయతీ అధికారులు ఊరూరా ఉన్న జలాశయాల వద్ద అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై జిల్లా కలెక్టర్లకు నివేదిక ఇవ్వాలి. ప్రతి మండలంలో ఐదుగురు అధికారులతో వరద నిర్వహణ కమిటీలను నియమించాలి" అని సీతక్క సూచించారు. సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఈఎన్‌సీలు కృపాకర్‌రెడ్డి, కనకరత్నంతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### రైతన్నలారా.. రుణమాఫీ కాలేదనే కారణంతో

## ఆత్మహత్యలు చేసుకోకండి

- **రుణమాఫీ కాలేదని ఆత్మహత్య చేసుకున్న రైతు మృతదేహాన్ని గాంధీలో సందర్శించిన హరీష్ రావు**

**హైదరాబాద్,మహానాడు:**




రుణమాఫీ కాలేదన్న కారణంతో మేడ్చల్‌కు చెందిన రైతు సురేందర్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. పంట పండించే రైతన్న ప్రాణం కోల్పోయి గాంధీ ఆసుపత్రి మార్చురీలో ఉండటం మనస్సును కలిచి వేసింది. రైతన్న లారా.. రుణమాఫీ కాలేదనే కారణంతో దయచేసి ఆత్మ హత్యలు చేసుకోకండి. ధైర్యాన్ని కోల్పోకండి. బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుంది. ప్రతి రైతుకు రుణమాఫీ చేసే దాకా ప్రభుత్వాన్ని వదలిపెట్టం. కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర రైతాంగం పక్షాన రాజీలేని పోరాటం చేస్తం.

ముఖ్యమంత్రి గారూ.. మీ తప్పుడు ప్రకటనలు, బుకాయింపులతో రైతులు ఆత్మస్థైర్యం కోల్పోతున్నరు. రుణమాఫీ కాదేమోనని ఆత్మహత్యలు చేసుకుంటున్నరు. దయచేసి బాధ్యతగా వ్యవహరించండి. మేనిఫెస్టోలో చెప్పినట్లు రైతులందరికి రుణమాఫీ అమలు చెయ్యండి. రుణమాఫీ అమలు విషయంలో మీరు నిర్దేశించుకున్న డెడ్ లైన్ ముగిసి నెలకావొస్తున్నది. ఇప్పటికైనా కళ్లు తెరిచి మాట నిలుపుకోండి.

## జిట్టా కన్నుమూత

**భువనగిరి,మహానాడు:**

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కన్నుమూశారు. బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆయన గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతికకాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు.



బీఆర్ఎస్ ఆవిర్భావం తర్వాత జిట్టా బాలకృష్ణారెడ్డి పార్టీ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. కానీ, 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టికెట్ దక్కకపోవడంతో పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆయన ఇండిపెండెంటుగా పోటీ చేసి ఓడిపోయారు. 2014, 2018 ఎన్నికల్లో పోటీ చేసిన ఆయన ఓటమి చవిచూశారు.

2009లో నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. తర్వాత వైసీపీలో చేరారు. తర్వాత సొంతంగా యువ తెలంగాణ పార్టీని నెలకొల్పి కార్యక్రమాలు చేపట్టారు.

నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ తరపున పాల్గొన్నారు. తర్వాత పార్టీని ఢిల్లీలో బీజేపీ పెద్దల సమక్షంలో బీజేపీలో విలీనం చేశారు. రాష్ట్రంలో అధ్యక్షుని మార్పు జరిగాక జిట్టాను బీజేపీ నుంచి సస్పెండ్ చేశారు. తర్వాత భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నెల రోజులు కూడా గడువక ముందే గతేడాది అక్టోబర్ 20న బీఆర్ఎస్‌లో చేరారు.

## జిట్టా బాలకృష్ణ రెడ్డి మృతికి సీఎం రేవంత్ రెడ్డి సంతాపం

**హైదరాబాద్,మహానాడు:**



తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని ఆవేదన చెందారు.

యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

### కేసీఆర్, కేటీఆర్ దిగ్భ్రాంతి

తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డి మరణ వార్త తనను ద్రిగ్బంతికి గురిచేసిందని బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్ , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. జిట్టా బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కేటీఆర్ ప్రార్థించారు. ఆయన కుటుంబ సభ్యులకు కేటీఆర్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తెలంగాణ ఉద్యమంలో ఎంతో క్రియాశీలకంగా వ్యవహరించి మొదటి నుంచి కేసీఆర్ వెంటానడి చిన వ్యక్తుల్లో జిట్టా ఒకరని కేటీఆర్ చెప్పారు. చిన్న వయసులో ఆయన లోకాన్ని వీడటం బాధిస్తోందన్నారు.

### హరీష్ రావు సంతాపం

తెలంగాణ మలిదశ ఉద్యమ సహచరుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డి గారి మరణం నన్ను కలచివేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన అనేక పోరాటాల్లో కలిసి పనిచేశాం. భువనగిరి ప్రాంత ప్రజల కోసం జిట్టా ఎంతో తపనపడ్డారు. అనేక సేవా కార్య క్రమాలు నిర్వహించారు. రాష్ట్రంలో యువజన సంఘాల సమాఖ్యను ఏర్పాటు చేసి యువతను ఏకం చేసే ప్రయత్నం చేసారు. బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగం పటిష్టానికి కృషి చేశారు.

### తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

కేసీఆర్ పిలుపు మేరకు మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన సహచర ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి అకాల మరణం నన్ను వ్యక్తి గతంగా కలిచివేసింది. 52 ఏళ్ల వయసులో అనారోగ్యం బారిన పడిన జిట్టా త్వరలోనే కోలుకొని మళ్ళీ మనందరి మధ్యలోకి వస్తారని ఆశించాం. కానీ దురదృష్టవశాత్తు చికిత్స పొందుతూనే ఆయన మరణించారని తెలిసిన వార్త గుండెకు భారాన్ని కలిగించింది.

## బాలకృష్ణా రెడ్డి మృతి దిగ్భ్రాంతికరం

- **కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:**

ప్రముఖ తెలంగాణవాది, మలిదశ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి మృతి దిగ్భ్రాంతికరం... వారు మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చిన్నతనం నుంచి జాతీయవాద రాజకీయాలకు, బీజేపీతో సన్నిహితంగా ఉంటూ సమాజం కోసం ఎంతో తపనపడే వారు... బీజేపీలోనూ చేరి నాటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపట్టిన అనేక ఉద్యమాలు, పోరాటాల్లో భాగమయ్యారు... ఉద్యమ కాలం నుంచే వారితో వ్యక్తిగతంగానూ అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబీకులకు, మిత్రులకు, అభిమానులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని నిండుమనసుతో భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు.



జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శనివారం 07, సెప్టెంబర్ 2024


# వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ సూచన**

**విజయవాడ, మహానాడు:** వరదలతో అవస్థలు పడుతున్న ప్రజానీకానికి అండగా నిలిచే మహా కార్యక్రమంలో తన వంతు బాధ్యత నెరవేర్చేందుకు ఎప్పుడూ ముందుంటానని నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. ఈ మేరకు విజయవాడ నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల్ని పరిశీలించారు. అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. వరదల కారణంగా వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, తక్షణమే శానిటేషన్ పనులు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటికీ మెడికల్ కిట్ అందించి అత్యవసర సమయంలో




వినియోగించడం గురించి తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.



గన్నవరం మండలం కేసరపల్లి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ...



కేశరపల్లి గ్రామంలో రైతును ఓదార్చే ప్రయత్నం చేసిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిపై సెక్రటేరియట్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, బండి సంజయ్...



విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని54డివిజన్ పంజా సెంటర్‌లోని వీధుల్లో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యటన. వరద బాధితులకు అందిస్తున్న అత్యవసర సరుకులు వాటర్ బాటిల్స్, ఫుడ్ పాకెట్స్ పరిశీలించిన మంత్రి



తాడేపల్లిలోని డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యాలయంలో మంత్రి అనిత. గోదావరికి భద్రాచలం, ధవళేశ్వరం బ్యారేజ్‌ల వద్ద పెరుగుతున్న వరద, విజయవాడ బుడమేరు వద్ద గల పరిస్థితి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అనిత






జగ్గయ్యపేట నియోజకవర్గం నందు వరదల కారణంగా పశువులకి పశు గ్రాసం లేక ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చొరవతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఉచిత పశుగ్రాసం, సమీకృత ద్రాణాని స్థానిక పశువుల ఆస్పత్రి నందు పశు పోషకులకు నష్టపోయిన పసువులకు అందజేయడం జరిగింది



వరద ముంపు ప్రభావంలో గేదల కోసం వెళ్లి వరదల్లో చిక్కుకుని మరణించిన 22వ డివిజన్ కృష్ణలంక సతీష్ కుమార్ రోడ్డుకు చెందిన పోలిశెట్టి చంద్రశేఖర్ కుటుంబ సభ్యులకు రాష్ట్రప్రభుత్వం అందించిన రూ.5 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ నేటి సాయంత్రం బాధితులు ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి చెక్కును అందజేశారు.




వరద భాదితుల సహాయర్థం పంపిణీ చేసే బియ్యం, నిత్యావసర సరుకుల వందలాది వాహనాలకు మంత్రి అచ్చెన్నాయుడు, మంత్రి నాదెండ్ల మనోహర్‌తో కలిసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఎంపి కేశినేని శివనాథ్



విజయవాడలోని 18,19,20వ డివిజన్‌లలో పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు వచ్చిన ఆహారం అందరికీ అందుతుందా అని బాదితులను అడిగి తెలుసుకుంటున్న మంత్రి సంధ్యారాణి

## ఘనంగా మాజీ మంత్రి యస్.రామచంద్రారెడ్డి జయంతి

సత్యసాయి జిల్లా పెనుకొండ మండలం కొండంపల్లి గ్రామంలో కీర్తిశేషులు, 14 శాఖలకు మంత్రిగా, ఎంపీగా పనిచేసి ఎన్నో ఉన్నతమైన పదవులో పనిచేసి తెలుగుదేశం పార్టికోసం ఎంతో కృషి చేసిన యస్ రామచంద్రారెడ్డి జయంతి సందర్బంగా కుటుంబ సభ్యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన రామచంద్ర రెడ్డి కుమార్తె, బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవిత





## వరద బాధితులకు ఆహార ప్యాకెట్లు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**జగ్గయ్యపేట,మహానాడు:**
ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న జగ్గయ్యపేట మండలం, బూదవాడ గ్రామంలో నాయకులతో కలిసి ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు పెనుగంచిప్రోలు మండలం & పెనుగంచిప్రోలు గ్రామానికి చెందిన దాసరి కుల సంఘం ఈశ్వరమ్మ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 400 మందికి ఆహార పొట్లాలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి దాతలు పెనుగంచిప్రోలు దాసరి కుల సంఘస్తులు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కత్తా వెంకట నరసింహారావు, నీటి సంఘం మాజీ అధ్యక్షులు యానాల గోపీచంద్, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), మాజీ సర్పంచ్ సీలం లక్ష్మయ్య, పటాపంచుల తిరపారావు, నటుకుల రవి, కరిసే మోహన్ రావు, శ్రీకాంత్, పుల్లయ్య, పల్లెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం

**◆ స్పీకర్ అయ్యన్న పాత్రుడు**



**విజయవాడ, మహానాడు:**
పర్యావరణ పరిరక్షణలో అందరం భాగస్వాములవు దామని రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు తెలుగు రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి పూజను ప్రోత్సహిస్తూ, ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "మట్టిలో పరమాత్మను దర్శించే అద్భుతమైన తత్వదర్శనం, యోగదర్శనం పార్థివ గణపతి పూజలో ఉన్నది గనుక వినాయక చవితికి గణపతిని మట్టితో తయారు చేయాలని పురాణాది శాస్త్రాలు సూచిస్తున్నాయి... కావున, ఈ వినాయక చవితికి మట్టి గణపతిని మాత్రమే పూజిద్దాం," అని రాష్ట్ర ప్రజలను పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ఆదిమూలంపై కేసు నమోదు

**నేడో, రేపో పదవికి రాజీనామా చేసే అవకాశం**



**తిరుపతి, మహానాడు:**
తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో సస్పెండ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై కేసు నమోదు అయింది. బాధితురాలు వరలక్ష్మి ఫిర్యాదు మేరకు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై ఈస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. సెక్స్ వల్ హెరాస్ మెంట్ చేస్తూ, శారీరకంగా అనుభవిస్తూ, తనని రేప్ చేసినట్టు బాధితురాలు ఫిర్యాదు చేసింది. భీమాస్ పారడైజ్ రూమ్ నంబర్ 105, 109 లో నా ప్రమేయం లేకుండా అత్యాచారం చేసినట్టు ఫిర్యాదు. ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో BNS Cr:430/2024 నమోదు అయింది. భీమాస్ పారడైజ్ హెూటల్ లో సి.సి. పుటేజీని ఈస్ట్ పోలీసులు సేకరించారు.

## వైసీపీ నేతలారా... చేతనైతే సాయం చేయండి.. విమర్శలొద్దు!

**◆ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి**

**విజయవాడ, మహానాడు:**
వైసీపీ నేతలకు వరదల గురించి మాట్లాడే అర్హత లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విజయవాడ జక్కంపూడిలో శుక్రవారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా వరద బాధితులకు వైద్యం అందిస్తున్న మెడికల్ క్యాంపులు పరిశీలించారు. ఫిట్స్ వచ్చిన మహిళకు దగ్గరుండి వైద్యం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సొంత జిల్లాలో గుండ్లకమ్మ గేటు కొట్టుకుపోతే ఆ గేటు పెట్టడం చేతకాని వైవీ సుబ్బారెడ్డి నేడు వరదలపై మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. కష్టాల్లో ఉన్న



ప్రజలను మా ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటోంది... . వైసీపీ నేతలకు చేతనైతే సాయం చేయాలి తప్ప... తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలిసి గొల్లపూడిలోని వ్యవసాయ మార్కెట్లో వరద బాధితులకు అందించనున్న నిత్యవసర సరుకులను పరిశీలించారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 07, సెప్టెంబర్ 2024




## దాతృత్వం చాటుకుంటున్న దాతలు...

# వెల్లువలా విరాళాలు

**విజయవాడ,మహానాడు:** సీఎం సహాయ నిధికి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. వరద బాధితులకు సహాయం అందించేందుకు ముందుకు రావాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపుతో దాతల నుండి స్పందన పెద్ద ఎత్తున లభిస్తోంది.



విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ లో సీఎం చంద్రబాబును రాజకీయ పార్టీల నేతలు, పలు వ్యాపార సంస్థల అధినేతలు, ఉద్యోగులు, ప్రముఖులు, కార్మిక సంఘాల నాయకులు కలిసి విరాళాలను చెక్కు, నగదు రూపంలో అందించారు. విరాళాలు అందించిన వారిలో....


1. కాటూరి సుబ్బారావు రూ.10 కోట్లు
2. జాస్తి సుధా అండ్ వెంకట్ ఫ్యామిలీ రూ.5 కోట్లు
3. శ్రీ చైతన్య, శ్రీ కళ్యాణ చక్రవర్తి మెమోరియల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ రూ.2 కోట్లు
4. విట్ ఛాన్సలర్ డా.విశ్వనాథమ్ రూ.1 కోటి 57 లక్షల 50 వేలు
5. మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు రూ.1 కోటి
6. రవికుమార్ రెడ్డి, బపేశ్వరరావు (సుజలాన్ & యాక్సిస్ ఎనర్జీ) రూ.1 కోటి
7. సీఎం రాజేష్, సీఎం రిత్విక్ రూ.1 కోటి.
8. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అలిమినేని సురేంద్ర బాబు రూ.50 లక్షల
9. విజయవాడ క్లబ్ తరపున సెక్రటరీ పి.చంద్రశేఖర్ రావు, శైలేష్, రాజా రూ.50 లక్షలు
10. టీడీపీ నేత కోటంరెడ్డి శ్రీనివాసరెడ్డి రూ.5 లక్షలు
11. కోటం సంధ్య రూ.5 లక్షలు
12. సిశ్వాన్ ఇన్ ఫ్రా రూ.5 లక్షలు
13. వై.చలపతి రావు రూ.1 లక్ష
14. పరుచూరి శ్రీనివాసరావు రూ.1 లక్ష
15. సీహెచ్ దీపిక రూ.1 లక్ష
16. ఏ.శోభారాణి రూ.50(నగదు)
17. స్వాతంత్ర్య సమరయోధులు-సర్వోదయ ట్రస్ట్ తరపున డా.మోహన్ కృష్ణ రూ.1.50 లక్షలు
18. బొప్ప అనురాధ రూ.1 లక్ష
19. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఒక రోజు మూల వేతనం.
20. బి.అనురాధ రూ.1 లక్ష
21. పరుచూరి అజయ్ కుమార్ రూ.10 వేలు
22. సంధ్యారాణి రూ.10 వేలు....విరాళంగా అందించారు.

ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నందుకు దాతలకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.


















జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 07, సెప్టెంబర్ 2024



## బీసీ గురుకులాల అభివృద్ధి
# తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

- బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ ఎస్.సవిత
- రాంపురంలో ఎంజేపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం
- అడ్మిషన్లు ప్రారంభించామన్న మంత్రి
- వచ్చే విద్యా సంవత్సరానికి సొంత బిల్డింగ్ నిర్మిస్తాం గడిచిన 5 ఏళ్లూ నలిగిపోయిన బీసీ విద్యార్థులు : మంత్రి సవిత



పెనుకొండ,మహానాడు: చంద్రబాబు రాకతో బీసీ విద్యార్థులకు మరోసారి మంచి రోజులు వచ్చాయని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. పెనుకొండలోని తన స్వగ్రామం రాంపురంలో ఎంజేపీ బాలిక రెసిడెన్షియల్ స్కూల్ ను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి పోలా భాస్కర్, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అణగారిన వర్గాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు వసతితో కూడిన ఉన్నత విద్య అందించాలన్న ఉద్దేశంతో అన్న ఎన్టీ రామారావు సంక్షేమ హాస్టళ్లను ప్రారంభించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలనను సాగిస్తున్న సీఎం చంద్రబాబు సైతం సంక్షేమ హాస్టళ్ల అభివృద్ధికి ఏటా భారీ ఎత్తున నిధులు మంజూరు చేశారన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతమున్న రెసిడెన్షియల్ స్కూళ్లన్నీ టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే ఏర్పడినేవనని అన్నారు.

టీడీపీ ప్రభుత్వాల ముందు చూపు వల్ల నేడు ఎందరో బీసీ విద్యార్థులు ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. రాయలసీమలో ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం, కర్నూలులో బీసీల సంఖ్యలో ఎక్కువగా ఉందని, విద్యార్థుల సౌలభ్యం కోసం మరో రెసిడెన్షియల్ స్కూల్ అవసరమని సీఎం చంద్రబాబును కోరామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా మరో ఆలోచన లేకుండా చంద్రబాబు పెనుకొండ నియోజక వర్గానికి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ను మంజూరు చేశారన్నారు.

### గడిచిన 5 ఏళ్లు నలిగిపోయిన విద్యార్థులు

గడిచిన అయిదేళ్లలో జగన్ రెడ్డి అసమర్థ పాలనతో బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులతో నలిగిపోయారని మంత్రి సవిత ఆవేదన వ్యక్తంచేశారు. చిన్న చిన్న మరమ్మతులకు సైతం నిధులు మంజూరు చేయలేదన్నారు. దీంతో బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థుల జీవితాలు నరక ప్రాయంగా మారాయన్నారు.

నా బీసీలు...నా ఎస్సీలు...నా ఎస్టీలు...అని కబుర్లు చెబుతూ జగన్ రెడ్డి...టీడీపీ హయాంలో నిర్మించిన భవనాలకు రంగులు వేయడం తప్ప మరే అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేసి, నిర్మించిన రెసిడెన్షియల్ హాస్టళ్ల భవనాలు 80 నుంచి 90 శాతం పూర్తయ్యాయని, వాటిని కూడా పూర్తి చేయలేని అసమర్థుడు జగన్ అని తీవ్రంగా విమర్శించారు.

### అడ్మిషన్లు ప్రారంభం

ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే రాంపురం రెసిడెన్షియల్ స్కూల్లో బోధన ప్రారంభిస్తున్నామని, ఇప్పటికే అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైందని మంత్రి సవిత వెల్లడించారు. అనంతరం రెసిడెన్షియల్ స్కూల్ ప్రారంభం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో తాత్కాలిక భవనంలో రెసిడెన్షియల్ ను ప్రారంభించామని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి సొంత భవనం సిద్ధం చేస్తామని తెలిపారు. నిధులు సిద్ధంగా ఉన్నాయని, అధికారులు స్థలం చూపించగానే భవన నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు.

## అధికార మదంతోనే
# టీడీపీ ఆఫీసుపై దాడి!

- లక్షలాది కార్యకర్తలకు ఇది ఒక దేవాలయం
- జగన్ రెడ్డికి, సజ్జలకు తెలియకుండానే దాడి జరిగిందా..?
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య సూటి ప్రశ్న



మంగళగిరి, మహానాడు: అధికార మదంతోనే మంగళగిరి తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంపై దాడి జరిగిందని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ఆరోపించారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే... "లక్షలాది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఒక దేవాలయంగా భావిస్తారు. ఇటీవల మాజీ ఎంపీ నందిగం సురేష్ ను మంగళగిరి పోలీసులు హైదరాబాద్ లో అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఆయన పాత్రధారి మాత్రమే.. సూత్రధారులు ఎవరో తేల్చి, వారిని త్వరగా అరెస్టు చేయాలి. అసలు కార్యాలయంపై దాడి జరుగుతుందని అప్పటి సీఎం జగన్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు సజ్జలకు తెలియకుండా జరిగిందా..? వారి అధికారాన్ని అడ్డం పెట్టుకుని దాడి చేశారు... కేసును సరిగ్గా విచారణ చేయకుండా పక్కన పడేశారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి వచ్చాక ఆ కేసును దర్యాప్తు వేగవంతమైంది. పార్టీ కార్యాలయంపై దాడి పెద్ద కుట్ర.. హిందు దేవాలయాలపై దాడి హిందువులు ఎంత బాధపడతారు. మసీద్ పై దాడి చేస్తే ముస్లింలు ఎంత బాధపడతారు. ఒక చర్చిపై దాడి జరిగితే క్రైస్తవులు ఎంత బాధపడతారు. ఆ రకంగానే దేవాలయం లాంటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు బాధపడరా..?

ఈ దాడి పక్కా ప్రణాళిక ప్రకారం జరిగిన దాడి.... దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులను బయటకు తీయాలని డిమాండ్ చేస్తున్నాం. అరెస్టు అయిన వారిని, అరెస్టు కాబోతున్న వారిని కూడా పోలీసు కస్టడీలోకి తీసుకోవాలి. ఈ కుట్రలో అసలు సూత్రధారులు ఎవరు..? దాడి చేయమని చెప్పిన వారు ఎవరు..? పోలీసులు వ్యవస్థ బయటకు తీయాలి. దాడి సమయంలో అందరీ చేతుల్లో బీరు బాటిల్స్ ఉన్నాయి.. ఆ రోజు నేను చూశాను. ఎవరు పోయించారు వారికి ఆ మందు.. ఎంత తాగకపోతే వారు కేంద్ర కార్యాలయంపై బీరు బాటిల్స్‌లో మందు ఉండగానే విసిరికొడతారు... డ్రగ్స్ సైతం సేవించి ఉన్నారు. అరెస్టు చేసిన వారందరికీ డ్రగ్స్ టెస్టులు కూడా నిర్వహించాలి. ఇందులో జగన్ రెడ్డి పాత్ర ఏంటి..? సజ్జల పాత్ర ఏంటి..? ఇంటెలిజెన్స్ వారి పాత్ర ఏంటి..? నిగ్గు తేల్చాలి. ఈ కుట్ర మొత్తం బయటకు రావాలి" అని అన్నారు.

# సైనేడ్‌తో ముగ్గురి హత్య!

- ముగ్గురు మహిళల కిరాతకం!
- మరో ముగ్గురిపై హత్యాయత్నం
- నగలు, డబ్బు కోసం దారుణాలు
- తెనాలిలో సంచలనం



తెనాలి, మహానాడు: స్థానిక యడ్ల లింగయ్య కాలనీలో ఈ ఏడాది జూన్ నెలలో రజిని అనే మహిళ ఆటోను బాడిగకు మాట్లాడుకుంది. వడ్లమూడి వద్ద నిర్మానుష్య ప్రాంతానికి వెళ్ళాలని డ్రైవర్‌కు చెప్పింది. ఆటోలో రజినితోపాటు నాగూర్ బీ అనే మహిళ కూడా ఎక్కింది. వీరితోపాటు వెంకటేశ్వరి అలియాస్ బుజ్జి అనే మహిళ ఆటోను ఫాలో అవుతూ బైక్‌పై వచ్చింది. మార్గమధ్యలో ఆటో డ్రైవర్ చేత రజిని బ్రీజర్ కొనిపించింది. రజిని, నాగూర్ బీ, వెంకటేశ్వరి వడ్లమూడి సమీపంలోని నిర్మానుష ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ నాగూర్ బీ కి ఇవ్వాలనుకున్న బ్రీజర్‌లో రజిని, వెంకటేశ్వరి సైనేడ్ కలిపి ఇచ్చారు. బ్రీజర్ తాగిన వెంటనే నాగూర్ బీ చనిపోయింది. ఆమె ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలును తీసుకుని ఇద్దరూ మహిళలు అక్కడ నుండి వెళ్ళిపోయారు.



నాగూర్ మృతిని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఆటో డ్రైవర్‌ను విచారించగా రజిని అనే మహిళ ఆటోలో వచ్చినట్టు డ్రైవర్ చెప్పాడు. యడ్ల లింగయ్య కాలనీకి చెందిన రజినిని అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. బంగారు ఆభరణాలు కోసం నాగూర్ బీ కి సైనేడ్ కలిపిన బ్రీజర్ తాగించినట్టు ఆ ఇద్దరూ మహిళలు చెప్పారు. ఆ తర్వాత దర్యాప్తులో భాగంగా మరో ముగ్గురు మహిళలకు సైనేడ్ ఇచ్చి చంపినట్టు విచారణలో తేలింది.

- 2022 లో మార్కాపురానికి చెందిన సుబ్బలక్ష్మిని ఆమె ఆస్తి, డబ్బుల, బంగారు ఆభరణాలు కోసం ఇదే తరహాలో మద్యంలో సైనేడ్ కలిపి ఇచ్చి చంపారు. వెంకటేశ్వరికి సుబ్బలక్ష్మి స్వయాన అత్త.
- 2023లో నాగమ్మ అనే మహిళను థమ్సప్‌లో సైనేడ్ కలిపి హతమార్చారు. ఆమె వద్ద తీసుకున్న 20,000 రూపాయల అప్పు ఎగ్గొట్టేందుకు చంపేశారు.
- తెనాలికి చెందిన పీసు అలియాస్ మోషే అనే వ్యక్తి తరుచూ భార్యను వేధిస్తున్నాడు. అతన్ని చంపేందుకు అతని భార్యతో చేతులు కలిపి 2024లో మద్యంలో సైనేడ్ కలిపారు. అతను చనిపోయిన తర్వాత వచ్చే ఫెన్షన్, ఇన్సూరెన్స్ డబ్బులు పంచుకునేందుకు ఆమెతో అగ్రిమెంట్ కుదర్చుకున్నారు.

ఈ నాలుగు హత్యలే కాకుండా మరో ముగ్గురిపై హత్యాయత్నం చేశారు. వారికి ఆహారం, కూల్ డ్రింగ్, టీ లలో సైనేడ్ కలిపి ఇవ్వగా చివరి సమయంలో ప్లాన్స్ వర్కువుట్ అవ్వ లేదు. అప్పులు ఎగ్గొట్టడం, వారి వద్ద నున్న బంగారు ఆభర ణాలు దోచుకోవాలన్న ఉద్దేశంతోనే సైనేడ్ కలిపి హత్యలు చేసినట్టు పోలీసుల విచారణలో వెల్లడైంది.

ఈ హత్యలన్నింటింకి ముగ్గురు మహిళలే కారణమని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. వీరికి సైనేడ్ విక్రయిస్తున్న కృష్ణ అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు ఆయన చెప్పారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ ప్రజలను హెచ్చరించారు.



# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు: గుంటూరు జిల్లాలో మొట్టమొదటి సారిగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో మెగా జాబ్ మేళా బ్రోచర్ ను హెచ్ ఆర్ & కో ప్రతినిధులు, ఎన్డీయే కూటమి నేతలతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షలకు అనుగుణంగా చదువుకున్న ప్రతి యువతకు ఉద్యోగం కల్పించటం లక్ష్యంగా పెట్టుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా హెచ్ ఆర్ & కో కంపెనీ సహకారంతో గుంటూరు పశ్చిమ నియోజక వర్గంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నామని, విద్యార్హతతో సంబంధం లేని వ్యక్తి దగ్గర నుండి ఉన్నత చదువులు చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి కలిపించటమే ఈ మెగా జాబ్ మేళా లక్ష్యమన్నారు. నిరుద్యోగులు తమ పేర్లను ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఎన్డీయే కూటమి నేతలు తమ డివిజన్ లలో చదువుకున్న యువతను గుర్తించి, వారిని ఈ మెగా జాబ్ మేళాలో భాగ స్వామ్యం చేయాలన్నారు. ఈ మెగా జాబ్ మేళా కు రుసుము ఉండదని, సొంత ఖర్చులతో నిర్వహించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, కోవెలమూడి రవీంద్ర, వనమా నరేంద్ర, చెరుకూరి తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# బెజవాడలో జగన్ బురద రాజకీయం!



- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

విజయవాడ, మహానాడు: మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి లండన్ పారిపోయే దారిలేక వరదల్లో విలవిల్లాడుతున్న బెజవాడ నగరంలో బురద రాజకీయం చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. నాయకుడంటే ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలవాలి... ఆ స్ఫూర్తిని కూడా మరిచిపోయి లండన్ విహార యాత్రకు ఏర్పాట్లు చేసుకున్న వ్యక్తి జగన్ అని ఆయన దుయ్యబట్టారు. ఈ మేరకు ఆయన శుక్రవారం విలేఖర్లతో మాట్లాడారు. కోర్టు కేసుల కారణంగా పాస్‌పోర్ట్ సీజ్ అయి ఆ పర్యటనకు వీలు కాకపోవడంతో ఆ విషయం బయటకు రాకుండా విజయవాడకొచ్చి ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ పొద్దుపుచ్చుతున్న జగన్‌ను ఏం అనాలో కూడా అర్థం కావడం లేదన్నారు.

విజయవాడ వరదలు మానవ తప్పిదం అని, ప్రభుత్వం సహాయ చర్యలు సరిగా లేవంటూ జగన్, వైకాపా తప్పుడు ప్రచారాలు చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగానే ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న అతిపెద్ద విపత్తు జగన్ రెడ్డే అని విమర్శించారు. అయిదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి 2014-19 మధ్య చంద్రబాబు తలపెట్టిన, దాదాపు పూర్తి చేసిన ప్రాజెక్టుల్ని నాశనం చేయడం తప్ప జగన్ రెడ్డి చేసిందేంటని ప్రశ్నించారు.

# తెలుగు యువత అధ్యక్షుడికి ఘన సత్కారం



మంగళగిరి, మహానాడు: విపత్తుల్లో పార్టీ పిలుపుతో సహాయక కార్యక్రమాలు చేపట్టేందుకు ధైర్యంగా ముందుకొచ్చి సత్తాచాటి ప్రజలు కష్టాలలో భాగస్వామ్యం అవడం అభినందనీయమని గుంటూరు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయికృష్ణ ను తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావు దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. సాయి కృష్ణ విజయవాడలో మూడు రోజులు పాటు ఉండి సహాయక కార్యక్రమాల్లో పాలుపంచు కున్నారు. వరద నీటిలో సైతం 45, 47 డివిజన్లలో సేవలందించారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 07, సెప్టెంబర్ 2024

# సీఎం చంద్రబాబు చొరవతోనే వేగంగా కేంద్రం సాయం

**చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



**విజయవాడ, మహానాడు:** సీఎం చంద్రబాబు చొరవ, ప్రయత్నంతోనే శరవేగంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందుతోందని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ(టీడీపీ) చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానిదే ఈ ఘనత అని స్పష్టం చేశారు. విజయవాడ వరద విలయం జరిగిన మొదటిరోజు నుంచి ముఖ్యమంత్రి కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సాయాన్ని తీసుకుంటున్నారని, ఇప్పుడు స్వల్ప వ్యవధిలోనే కేంద్ర మంత్రులు పర్యటించడం, కేంద్రం ఆర్థిక సాయం కూడా ప్రకటించడం అన్నీ మరొకరికి సాధ్యమయ్యేవే కావన్నారు.

విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ పరిధిలో 4వ రోజూ ఆయన వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్ని పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, దాశరథి వీధి, మిల్క్ ఫ్యాక్టరీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు.

# చీరలు, దుప్పట్లు విరాళం

**గుంటూరు, మహానాడు:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపు మేరకు న్యాయవాది శివలీల విజయవాడ వరద బాధితుల కోసం చీరలు, దుప్పట్లను, అలాగే టీడీపీ నాయకులు చిట్టిప్రోలు లోకేశ్వరావు రూ.10 వేలను ఎమ్మెల్యే మాధవికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితుల కోసం తన పిలుపును అందుకొని శివలీల ముందుకు రావటం అభినందించదగిన విషయమని, ఇదే స్ఫూర్తితో దాతలు ముందుకు రావాలని, వారి నుండి సేకరించే విరాళాలను శనివారం విజయవాడలో వరద బాధితులకు పంపిణీ చేయనున్నామని మాధవి తెలిపారు.




# ప్రజలకు అండగా ప్రజలతోనే ఉంటా..

**వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**

**బాపట్ల, మహానాడు:** కొల్లూరు మండలం, భట్టిప్రోలు మండలంలోని లంక గ్రామాలు ఓలేరు పల్లెపాలెం, దోనేపూడి, తోకలవానిపాలెం, తురకపాలెం, కృష్ణనగర్ లలో శుక్రవారం వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనంద బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంతటి వరద ఎప్పుడు చూడలేదని, లంక గ్రామాల్లో ప్రజలు ఒక విలయాన్ని చూశారన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణం జరిగిన తర్వాత ఇలాంటి వరద ఎప్పుడు చూడలేదు... మా వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో లంక గ్రామాల్ని ముంచెత్తాయి... మూడు రోజులుగా లంక గ్రామాల ప్రజలు జలదిగ్బంధంలోనే ఉండిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడిప్పుడే వరద తగ్గుతున్న నేపథ్యంలో సహాయక చర్యలు ముమ్మరం చేసామని చెప్పారు. వరద రాకముందే ముందు జాగ్రత్త చర్యగా



అధికారులు అందరినీ అప్రమత్తం చేసాం... వరద సమయంలో కూడా ప్రజలకు ఆహారం డ్రింకింగ్ వాటర్ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలంతా ధైర్యంగా ఉండాలని... ప్రజలకు అండగా ప్రజలతోనే ఉంటానన్నారు.





## స్వల్పంగా పెరిగిన

# బుడమేరు వరద

◆ **ఆందోళన వద్దన్న మంత్రి నారాయణ**

**విజయవాడ, మహానాడు:** బుడమేరు వరద మరోసారి స్వల్పంగా పెరగడంతో విజయవాడలోని కొన్ని ప్రాంతాలు శుక్రవారం జలమయమయ్యాయి. సింగ్ నగర్‌లో మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించి, బాధితులతో మాటా ్లడారు. బుడమేరుకు పడిన మూడో గండి పూడ్చివేత పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి ధైర్యం చెప్పారు. గండి పూడ్చిన 12 గంటల్లో నీరు పూర్తిగా తగ్గిపోతుందని, ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. నీరు తగ్గిన వెంటనే పారిశుద్ధ్య పనులు వేగవంతం చేస్తామని తెలిపారు. కాగా, బాధితులకు అందుతున్న ఆహారం, నిత్యావసరాల సరఫరా పై మంత్రి ఆరా తీశారు. అలాగే, అయోధ్య నగర్ లో వరద తగ్గిన ప్రాంతాల్లో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.





# కొల్లిపర, తెనాలి మండలాల్లో పెమ్మసాని విస్తృత పర్యటన

◆ **నీటి మునిగిన పంటలు, దెబ్బతిన్న ఇళ్ళ పరిశీలన**

◆ **కేంద్ర ప్రభుత్వ సహకారంతో బాధితులను ఆదుకుంటామని భరోసా**







**తెనాలి, మహానాడు:** నీట మునిగిన పంటల నష్టాన్ని పూడ్చేందుకు ప్రభుత్వపరంగా అండగా నిలుస్తాం... బీమా, సబ్సిడీ, ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకుంటాం... అన్నవరం - అన్నవరపు లంక మధ్యన వంతెన నిర్మాణానికి గల సాధ్యాసాధ్యాలపై మా వంతు ప్రయత్నం చేస్తాం... అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ బాధితులకు భరోసా ఇచ్చారు.

పెమ్మసాని.. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్తో కలిసి కొల్లిపర మండలంలోని అన్నవరపు లంక, కొత్తూరు లంక, తెనాలి మండలంలోని బుర్రిపాలెం, చక్రాయపాలెం, కొలకలూరు ఖాజీపేట, హాఫ్ పేట గ్రామాల్లో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. అన్నవరపు లంక, కొత్తూరులంక గ్రామాల్లో వరద ప్రభావంతో ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. అన్నవరపు లంక, అన్నవరం వరకు 2.5 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ నిర్మిస్తే లంక గ్రామాలు భద్రంగా ఉంటాయని రైతులు పెమ్మసాని దృష్టికి తీసుకొచ్చారు. నీటిలో ఉన్న మొక్కలు దెబ్బతింటాయని, ఇదే వరద కొనసాగితే తమ గ్రామం మునిగిపోయే ప్రమాదం ఉందని కొత్తూరు లంక వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్ళ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఐదేళ్లకోసారి వరదలు రావడంతో తీవ్రంగా నష్టపోతున్నామని వివరించారు.

## దెబ్బతిన్న ఇళ్ళ పరిశీలన

బుర్రిపాలెం శివారు ప్రాంతాల్లో వరద కారణంగా ఇళ్ళు నీట మునిగాయని, ఆదుకోవాలని పెమ్మసానిని స్థానిక మహిళలు కోరారు. స్పందించిన పెమ్మసాని ఆ ఇళ్ళను పరిశీలించారు. వాటి నిర్మాణాలకు అధికారులతో కలిసి ప్రణాళిక రూపొందిస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

## కౌలు రైతులనూ ఆదుకుంటాం

తెనాలి మండలంలోని ఖాజీపేట, కొలకలూరు, హాంపేట గ్రామాల్లో పెమ్మసాని పర్యటించారు. స్థానిక రైతులు పెమ్మసాని వద్ద తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎక్కువ మంది రైతులు కౌలుకు భూములు తీసుకుని సాగు చేసుకుంటున్నామని, తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులనూ ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని పెమ్మసాని హామీ ఇచ్చారు. దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం అందిస్తా మన్నారు.



## శాశ్వత పరిష్కారానికి చర్యలు

లంక గ్రామాల్లో పర్యటించిన అనంతరం ఆలపాటి రాజా, కలెక్టర్ నాగలక్ష్మితో కలిసి పెమ్మసాని విలేకర్లతో మాట్లాడారు. ఈ ప్రాంత సమస్యలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టికి తీసకెళ్ళామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌ను ఆదుకునేందుకు కేంద్రం సుముఖంగా ఉందని వెల్లడించారు. నష్టపోయిన రైతులకు బీమా అందేలా చూస్తామన్నారు. వరద ప్రభావంతో జరిగిన నష్టాన్ని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటు న్నామని, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామని పెమసాని వివరించారు.





**సీఎంఆర్‌ఎఫ్ ఫండ్‌కు రూ. 5 లక్షల విరాళాన్ని తెలుగుదేశం పార్టీ(టీడీపీ) సీనియర్ నేత తాళ్ళ వెంకటేష్ యాదవ్ గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ద్వారా ఇచ్చారు.**



10

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 07, సెప్టెంబర్ 2024



సితారా సర్కిల్, కబేలా సెంటర్, చనమోలు వెంకట్ రావు పై ఓవర్ వరద ప్రాంతంలో ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, చదలవాడ అరవింద బాబు ఆహారం పంపిణీ చేశారు.

# సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకుంటున్నాం..

**విజయవాడ, మహానాడు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం రాత్రి ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఈ రోజు మధ్యాహ్నం ఏరియల్ సర్వే చేశాను. మొదట కొల్లేరు వరకు వెళ్లాను. తర్వాత బుడమేరుకు వచ్చాను. బుడమేరు చూసిన తర్వాత నేరుగా కృష్ణానదిని సముద్రం నుంచి ఇక్కడివరకు మొత్తం చూశాను. బుడమేరులో పని ఇంకా ముమ్మరంగా జరుగుతోంది. నేను ఇన్‌స్పెక్షన్ చేసిన బుడమేరు వంతెన, మధురానగర్‌లో ఎక్కడెక్కడ అడ్డంకులు ఉన్నాయో మొత్తం తొలగించమని స్పష్టమైన ఆదేశాలిచ్చాను.

ప్రధానంగా బుడమేరు గండి పూడ్చాలి. దీనివల్ల దాన్నుంచి నీరు ఇక్కడకు రాకుండా ఆగుతుంది. ఉన్ననీటిని బయటకు పంపాలి. అప్పుడే మేము చేసిన పనికి సార్థకత ఉంటుంది. ఈరోజు ఆరో రోజు. చాలా శ్రమిస్తున్నాం. మూడు గండ్లు ఉంటే రెండింటిని పూడ్చాం. మిగిలిన ఒక గండివల్ల 40 శాతం నుంచి 50 శాతం నీళ్లు వచ్చే పరిస్థితి ఉంది. నిన్న 9,000 క్యూసెక్కుల నీరు వచ్చింది. దీనివల్ల కొన్ని ప్రాంతాల్లో నీరు కొంతమేర పెరిగింది. ఇప్పుడు మళ్లీ తగ్గింది.

దాదాపు 3,500 క్యూసెక్కులు వస్తోంది. అయితే రాత్రికిగానీ తెల్లవారు లోపల గండిని పూడ్చనున్నాం. చాలా కష్టంగా ఉంది. దీనికోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నాం. ఈ పనిపై మంత్రి అదేపనిగా ఉన్నారు. మిలటరీ కూడా వచ్చారు. ఇప్పటివరకు మేము చాలా పనులు చేశాంగానీ ఈ పని మాకు కొత్తగా ఉందని.. అయినా మీతో కలిసి ఈ పనిని ఎలాగైనా పూర్తిచేస్తామని వారు అన్నారు. ఎక్కడా క్యాచ్‌మెంట్ ఏరియాలో వర్షం పడలేదు. ప్రస్తుతానికి అయితే ఇన్‌ఫ్లోస్ రావని నమ్మకం. ఏదేమైనా అన్ని జాగ్రత్తలూ తీసుకుంటూ ముందుకెళ్తున్నాం.

## ఫీడ్ బ్యాక్ ఆధారంగా మరింత మెరుగైన సేవలు

ఐవీఆర్ఎస్ ద్వారా మేము ఎప్పటికప్పుడు ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుంటున్నాం. అర్బన్ ఏరియాలోని 149 సచివాలయాలు, రూరల్ ప్రాంతంలోని 30 సచివాలయాల పరిధిలోని ఇన్‌ఛార్జ్‌లకు ఫీడ్‌బ్యాక్ ద్వారా వచ్చిన సమాచారాన్ని పంపించి, తగిన చర్యలు తీసుకోమంటున్నాం. చివరిమైలు వరకూ రీచ్ కావడానికి ఏమేమి చేయాలో అన్నీ చేస్తాం.

76.2 శాతం మంది మా ప్రాంతంలో శానిటేషన్ బాగా జరిగిందని చెప్పగా, ఇంకా మీ ప్రాంతంలో నీళ్లు ఉన్నాయా అని అడిగితే 62 శాతం మంది ఇంకా నీళ్లు ఉన్నాయని చెప్పారు. మెడికల్ క్యాంపులు సేవలందిస్తున్నాయా అడిగితే 76 శాతం మంది పనిచేస్తున్నాయని చెప్పారు. మరోవైపు ఆహార నాణ్యత బాగుందా అని అడిగితే 80 శాతం మంది బాగుంది అని చెప్పారు. ఎక్కడైనా క్వాలిటీ బాగోలేకపోతే బాగా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటున్నాం.

శుక్రవారం 3,12,300 ఆహార ప్యాకెట్లు, 11,54,000 నీటి బాటిళ్లు, 4,51,000 పాల ప్యాకెట్లు, 5.70 లక్షల బిస్కట్ ప్యాకెట్లు, 74 వేల క్యాండిళ్లు, 50 వేల అగ్గిపెట్టెలు పంపిణీ చేశాం. అదే విధంగా 284 ట్యాంకర్లు పనిచేస్తున్నాయి. ఇవి 400 ట్రిప్పులు తిరిగాయి. మరో 24 ట్యాంకర్లు శానిటేషన్‌కు పనిచేస్తున్నాయి.

1,29,000 నీటి కనెక్షన్లలో 1,16,803 కనెక్షన్లు ఇవ్వడం జరిగింది. పంపుల్లో ఇబ్బందుల వల్ల 12,197 కనెక్షన్లు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి.

## యుద్ధప్రాతిపదికన పారిశుద్ధ్య కార్యక్రమాలు

7,100 మంది శానిటేషన్ వర్కర్లు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు. 12 వేల 46 మెట్రిక్ టన్నుల ఘన వ్యర్థాలను తొలగించారు. 458 కి.మీ. మేర రోడ్లను శుభ్రం చేశారు. 110 ఫైర్ ఇంజిన్లు పనిచేస్తున్నాయి. ఇవి ఇప్పటికి 10 వేల ఇళ్లను శుభ్రం చేశాయి. రాత్రికి 15 వేలు అవుతాయని ఆశిస్తున్నాం. యుద్ధప్రాతిపదికన ఇళ్లను శుభ్రం చేసే పనులు చేస్తున్నాం. ఉచిత బస్సులు నడుపుతున్నాం.

ఇంటిదగ్గరే ఉంటే ఆలోచనలతో మానసికంగా ఆందోళన ఉంటుంది కాబట్టి బయటకు వెళ్లి చిన్నచిన్న పనులు చేసుకోవడానికి, ఆందోళన తగ్గించడానికి వీలుగా ఈ సర్వీసులను నడుపుతున్నాం. టెలీ కమ్యూనికేషన్‌కు సంబంధించి 15 తప్ప మిగిలిన అన్ని సైట్లు క్లియర్ అయ్యాయి. ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మెకానిక్.. ఇలా వివిధ సేవలు అవసరమయ్యేవారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆయా సేవలు అందుబాటులో ఉండేలా చేయడం జరుగుతుంది.

అర్బన్ కంపెనీతో ఇప్పటికే మాట్లాడాం. రేట్లు కూడా రేషనలైజ్ చేస్తున్నాం. సర్వీస్ ప్రొవైడర్లకు రేటింగ్ కూడా ఉంటుంది. సంక్షోభాన్ని కూడా ఓ అవకాశంగా తీసుకొని నైపుణ్యమైన పనివారిని అందుబాటులో ఉంచడం, సరైన శిక్షణ ఇవ్వడం, ఉపాధిని సృష్టించేదానికి ఆలోచిస్తున్నాం. ఇందుకోసమే డిజిటల్ సాధికారతను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నాం. సెల్‌ఫోన్‌ను ఉపయోగించుకొని ఇంటిదగ్గరే ఉండి ఏయే సేవలు పొందొచ్చు? అవసరమైన ప్రొడక్ట్‌లను ఎలా పొందొచ్చు? మీరు ఉత్పత్తి చేసే ఉత్పత్తులకు ఎలా మార్కెటింగ్ చేసుకోవచ్చు? ఇలాంటివన్నీ నేర్పించడం కోసం పెద్దఎత్తున డిజిటల్ ఎంపవర్‌మెంట్‌కు వెళ్తున్నాం.

ప్రతి వార్డులో ఇద్దరుముగ్గురిని లేదంటే అయిదారుగురిని పెట్టి శిక్షణ ఇప్పిస్తాం. శిక్షణ ఫలితాల ఆధారంగా సక్సెస్ రేటునుబట్టి గౌరవ వేతనం ఇస్తాం. ఇదికూడా ఇంటిదగ్గర కూర్చొని పది రూపాయలు సంపాదించుకునే మార్గం. దీనివల్ల ఎకానమీలో బాగా మార్పులు రాబోతున్నాయి.


## సంక్షోభాన్ని అవకాశంగా మలచుకుంటున్నాం

డ్రోన్లతో మొదటిసారి ఆహారాన్ని అందించాం. మనిషి వెళ్లలేని చోటుకు డ్రోన్ వెళ్లగలిగింది. దీన్ని ఇంకా ప్రాక్టీస్ చేస్తే చాలా రిమోట్ ప్లేస్ నుంచే పరిస్థితి వస్తుంది. కష్టంలో ఉన్నానని ఎవరైనా ఫోన్ చేస్తే జీపీఎస్, ప్రోగ్రామింగ్ ద్వారా అక్కడికి డ్రోన్‌ను చేర్చి వారి కష్టాన్ని తీర్చే పరిస్థితి వస్తుంది. ఇలాంటి అనేక మార్పులు తీసుకురావాలని ఆలోచిస్తున్నాం.

ఒక్క డ్రోనే కాదు.. ఒక సీసీటీవీ కెమెరా, ఒక సెల్‌ఫోన్.. ఈ మూడూ ఉపయోగించుకొని వాటిని కృత్రిమ మేథ, మెషీన్ లెర్నింగ్, అనలిటిక్స్‌తో అనుసంధానం చేసి సరైన నిర్ణయాలు తీసుకునే విధంగా ముందుకుపోతున్నాం. సంక్షోభాన్ని అవకాశంగా తీసుకుంటున్నాం.

ప్రతి కుటుంబానికి ఈరోజు నుంచి మూడురోజుల్లో 100 శాతంమేర నిత్యావసర సరుకులు ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నాం. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో చక్కెర, లీటరు పామాయిల్, రెండు కిలోల ఉల్లిపాయలు, రెండు కిలోల బంగాళాదుంపలు ఇస్తున్నాం. ఆరు సరుకులతో ఒక ప్యాకేజీ ఇస్తున్నాం. ఇక్కడ చిన్నా పెద్దా అనే వ్యత్యాసం చూడటం లేదు.. పేద, ధనిక అనేదాన్ని చూడటం లేదు. వరదలు అందరినీ సమానంగా చూశాయి. అందుకే ఈ ప్యాకేజీని అందరికీ వర్తించేలా చూస్తున్నాం.

ఈ ప్యాకేజీ సమాచారాన్ని.. ప్యాకేజీ కింద ఏమేం వస్తువులు ఇస్తున్నామో తెలియజేస్తూ నా పేరుమీద అందరికీ వాట్సాప్ మెసేజ్‌లు పంపుతా. ప్రజలకు ఒకటే చెబుతున్నా. ప్యాకేజీలో ఏయే వస్తువులు ఉన్నాయో అవన్నీ తీసుకునే హక్కు మీకుంది. గట్టిగా అడిగి తీసుకోమని చెబుతున్నా. నేనంటే ప్రజలకు ఓ విశ్వాసం.. నేను ఏ పనిచేసినా పద్ధతి ప్రకారం చేస్తాననే పేరుంది.



ఈ ప్యాకేజీ మీకు అందేవరకు ఆహారాన్ని పంపిణీ చేస్తాం. మీకు ఫుడ్ అవసరమా అని మేము అడగబోతున్నాం.. మీరిచ్చే సమాధానాన్నిబట్టి సరఫరా చేస్తాం. ప్యాకేజీ ఇచ్చిన రోజు డ్రై ఫుడ్ కింద 150 గ్రాముల నూడిల్స్, ఆరు ఆపిల్స్, ఆరు బిస్కట్ ప్యాకెట్లు, 6 లీటర్ల నీరు, 2 లీటర్ల పాలు అందజేస్తాం. ఆ తర్వాత కుక్డ్ ఫుడ్‌ని నిలిపేస్తాం. వారికివారు వంట చేసుకునే పరిస్థితి వస్తుంది. మిగిలిన సర్వీసులు ఏమేం కావాలో అవి అందిస్తాం. శానిటేషన్ చేసి ఎక్కడా అంటువ్యాధులు రాకుండా చర్యలు తీసుకుంటాం. వీలైనంత వరకు అన్ని ఇళ్లు, రోడ్లు క్లీన్ చేసే బాధ్యత తీసుకుంటున్నాం. డ్రెయిన్లు క్లీన్ చేస్తాం.

మేము ఎన్ని ఇచ్చినా కూరగాయలు విషయంలో రేట్లు బాగా పెంచేసే పరిస్థితికి వస్తున్నారు. అందుకే రూ. 2, రూ. 5, రూ. 10 కూరగాయలు అందజేస్తాం. ఏది తీసుకున్నా ఈ మూడు కాంబినేషన్‌లోనే ఉంటాయి. ఈరోజు 40 మెట్రిక్ టన్నుల కూరగాయలు తెచ్చాం. రేపు వీలైతే ఇంకా పెంచుతాం. సర్వస్వం కోల్పోయి ఏమి చేయాలో దిక్కోతోచని పరిస్థితుల్లో ఉన్నాం.

బట్టలు కూడా లేని పరిస్థితి. ప్రతి ఒక్క ఇంట్లో ఉన్న పుస్తకాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, మోటారు వాహనాలు వంటివి పోవడం జరిగాయి. వీటన్నింటికీ ఏమి చేయాలో ఆలోచిస్తున్నాం. ఇదిలా ఉంటే బుడమేరుకు మూడు గండ్లు ఉంటే గుర్తించి, ఆరోజు సరిచేసి ఉంటే ఈరోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. అయినా తప్పుచేసిన వారిలో బాధ లేదు. బుడమేరు మొత్తం కబ్జాలు జరిగాయి. ఇవన్నీ కలిపి విజయవాడలో ఉన్నవారికి శాపంలా మారాయి.

సర్వం కోల్పోయి చిక్కుల్లో ఉన్నవారికి ఏ విధంగా సాయపడాలా అనేదానికి సర్వశక్తులూ ఒడ్డుతున్నాం. ఈ రోజు నేను వెళ్లినపుడు చూస్తే ఇక్కడ తెలుగుదేశం, ఎన్‌డీఏ ప్రభుత్వం ఉందన్న ఒక నమ్మకం వారి ముఖాల్లో కనిపిస్తుంది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. నేను, పవన్ కళ్యాణ్, బీజేపీ.. ఈ ముగ్గురూ ఈ రోజు ఇక్కడ పనిచేస్తున్నారని చెబుతున్నారు. ఒక విశ్వాసముంది.. ఒక నమ్మకముంది అని చెబుతున్నారు.

ఇంకోపక్క చూస్తే ఖజానా ఖాళీగా ఉంది. రూ. 10 లక్షల కోట్ల అప్పులున్నాయి. ఎఫ్ఆర్‌బీఎం కూడా పర్మిట్ చేసే పరిస్థితి లేదు. అయినా సర్వశక్తులూ ఒడ్డుతున్నా. కేంద్ర ప్రభుత్వాన్ని కూడా కన్విన్స్ చేస్తున్నాం. సహాయం కోసం మొదటి రిపోర్టు రేపు ఉదయం వారికి పంపించి రిలీజ్ చేస్తాం.

## సాయమందించడం సమష్టి బాధ్యత

రాష్ట్రంలో, బయట ఉన్నవారిని.. నాపైన, ఇక్కడి ప్రజలపై అభిమానమున్న వారిని ఒకటే కోరుతున్నాం. మీరు కూడా మీ సీఎస్ఆర్‌గానీ.. సొంత డబ్బులు ఉపయోగించి.. ప్రతి ఒక్కరూ ఎంతవరకు చేయగలుగుతారో అంతవరకు చేయాలని కోరుతున్నా. పెద్దఎత్తున విరాళాలు ఇస్తున్నారు. ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల వ్యక్తులు, కాలేజీలు, విశ్వవిద్యాలయాలు.. ఇలా ప్రతి ఒక్కరూ సాయం చేసేందుకు ముందుకొస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన వారు కూడా ముందుకు రావాలి.

సమాజం పట్ల బాధ్యతకలిగిన ప్రతిఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నా. మీరు చేయగలిగింది చేయమని కోరుతున్నా. ప్రతి ఒక్క ఇల్లూ నిలదొక్కుకోవాలంటే ఏమిచేయాలి? వ్యాపారస్థులు మళ్లీ నిలదొక్కుకోవాలంటే ఏం చేయాలి? అనే దాన్ని ఆలోచిస్తున్నాం. ఇందుకు బ్యాంకులు, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నాం. రుణాలు రీషెడ్యూల్ చేసే విషయంపైనా వర్క్ చేస్తున్నాం.

ఆపదలో ఉన్నవారిని అందరం కలిసి ఆదుకోవాల్సిన అవసరముంది. బీమా కట్టిన ప్రతి ఒక్కరికీ సెటిల్‌మెంట్‌ను ఫాస్ట్ ట్రాక్‌లో చేస్తున్నాం. కొర్రీలు పెట్టకుండా అవసరమైతే ప్రభుత్వం నుంచి ఏమైనా క్లియరెన్స్‌లు ఇవ్వాలంటే ఇవ్వడం, సర్టిఫికెట్లు ఏమైనా అవసరమైతే ఇస్తాం.

ఇవన్నీ చేసి మళ్లీ విజయవాడలో భవిష్యత్తులో ఇలాంటి విపత్తు రాకుండా ఉండాలంటే ఏమేం చేయాలో అన్నీ చేస్తాం. హుద్‌హుద్ సమయంలో విశాఖ తరహాలోనే విజయవాడను కూడా వరదలకు ముందు.. వరదలకు తర్వాత అని మాట్లాడుకునేలా తయారుచేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రజలను అందరికీ ఒకటే కోరుతున్నాం. ఇది రాజధానిలో భాగం. ఇక్కడ ఎలాంటి విపత్తు వచ్చినా ఎలాంటి నష్టం రాకుండా చూసుకునే బాధ్యత అందరిపైనా ఉంది. దీనికి కూడా ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి అమలుచేస్తాం. ప్రకాశం బ్యారేజీని 15 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ చేసేలా మెరుగుపరిచే విషయమై ఆలోచిస్తున్నాం. ప్రాజెక్టును మెరుగుపరచడంపై కేంద్రంతో కూడా మాట్లాడుతున్నా.

## ప్రజలే దేవుళ్లుగా భావించి ప్రజాసేవకు అంకితమవుతాం

శనివారం వినాయకచవితి జరుపుకుంటూనే ప్రజలకు సేవ చేద్దాం. ప్రజలే దేవుళ్లుగా భావించి ప్రజాసేవకు అంకితమవుతాం. ఇక్కడ కూడా వినాయకచవితిని జరుపుకుందాం. దీన్ని భగవంతుడు కూడా ఆశీర్వదిస్తాడు.. అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

# రాజకీయాలు కాదు.. ప్రజలకు న్యాయం జరగాలి

**ప్రజలకు న్యాయం జరగాలి**

**నష్టపోయిన వారికి పరిహారం అందాలి**

**అందుకోసమే మా ప్రయత్నం**

**బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్**

**మహబూబాబాద్,మహానాడు:**

దొంగలు పడితే కొన్ని వస్తువులు ఉంటాయేమో కానీ వరద సర్వస్వం తీసుకుపోతుంది. ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. రాజకీయాలు కాదు. ప్రజలకు న్యాయం జరగాలి. విమర్శలు కాదు. ప్రజలకు న్యాయం జరగాలి. ఇప్పటికే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు బండి సంజయ్ కూడా పరిశీలించారు.

పరిహారం అందించాలని ఇప్పటికే కేంద్ర హోమ్ శాఖ మంత్రిని కోరాము. ఇంకా గ్రామాల్లో పంటనష్టం అంచనా వేయలేదు. కూలిన ఇళ్లు, చనిపోయిన పశుసంపద లెక్క తీయలేదు. పరిహారం ప్రకటించారు తప్ప, ఒక్క రూపాయి ఇవ్వలేదు. వెంటనే డబ్బులు అందించాలి.

కేంద్రం విపత్తు నిధి (NDRF) 1360 కోట్లు ఉన్నట్టు లెక్కలు చెప్తున్నాయి. రాష్ట్రం చెప్పాలి ఆ నిధులు ఏమయ్యాయని? మక్కపంట నోటికాడికి వచ్చింది. ఎకరానికి 40 వేలు పెట్టుబడి పెట్టారు. పత్తులు మురిగిపోతున్నాయి. కేవలం కొట్టుకుపోయినవే కాకుండా ఇలాంటి వాటికి కూడా నష్టపరిహారం అందించాలి. ఇసుక మేట వేసింది. చదును చేసుకోవడానికి నిధులునివ్వాలి.

మత్యకారులు ఒక్కో చెరువులో లక్ష నుండి 10 లక్షల చేపపిల్లలు పోసుకున్నారు. వారికి చేప పిల్లలు అందించాలి. చెరువు గండ్లు యుద్ధ ప్రాతిపదికన పూడ్చాలి.

పశుసంపద పాటు మత్స్య సంపదకు కూడా నష్టపరిహారం చెల్లించాలి.

ఆటోలు, ట్రాక్టర్లు, JCPలు కొట్టుకు పోయి ఉపాధి పోయిన వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలి. గ్రామాలు గ్రామాలే మునిగి పోయాయి. కట్టుబట్టలు తప్ప ఏం మిగలలేదు. మురికి



వాసన వస్తుంది. షాపులు మునిగాయి.. వెలకట్టలేని నష్టం జరిగింది. వీరందరికీ తక్షణ సాయం అందించాలి. గ్రామాలకు రోడ్లు వెంటనే పునరుద్ధరించాలని కోరుతున్న.

విమర్శించడం బంద్ పెట్టు. ఆదుకోవాల్సింది రాష్ట్ర ప్రభుత్వం. కేంద్రం నేరుగా డబ్బులు ఇవ్వదు. మీరు రిపోర్ట్ పంపితే కేంద్ర బృందాలు వచ్చి అంచనాలు తయారు చేసి నిధులు ఇస్తారు. ఐక్యంగా ధైర్యం నింపేలా నిజమైన సహకారం అందించాలి తప్ప, పరస్పర విమర్శలు తగదు అని సిఎం రేవంత్ రెడ్డికి హితవు.

## వ్యంగ్యాస్త్రాలు వద్దు: ధర్మారావు

సీఎం గారు వ్యంగ్యాస్త్రాలు వద్దు. సహాయం చేయండి. ఎనిమిది మంది ఎంపీలున్నారు సగం నిధులు తీసుకురండి అని మాట్లాడడం ఎంతవరకు సబబు?

రాజకీయం చేయవద్దు. వెంటనే నిత్యావసర వస్తువుల సరఫరా చేయాలి. ప్రభుత్వం ముందే స్పందించి ప్రజలను అప్రమత్తం చేసి ఉంటే ఇంత నష్టం జరిగేది కాదు. ఖమ్మంలో ముగ్గురుమంత్రులు పర్యటించారు. ఒకరికొకరికి పోసగడం లేదు. ఖమ్మంలోని బ్లీచింగ్ పౌడర్ లేదు.

కాసం వెంకటేశ్వర్లు, ధర్మారావు, సీతారాంనాయక్, కాలిప్రసాద్, విక్రమ్ రెడ్డి, జిల్లా బీజేపీ అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వరరావు, నాయకులు యాప సీతయ్య, మదన్ లాల్ పలువురు పాల్గొన్నారు.

# పదవి పోవడంతో జగన్ డిప్లొమాట్ పాస్‌పోర్టు రద్దు

**లండన్ ప్రయాణం వాయిదా**

**జనరల్ పాస్‌పోర్టు ఏడాది మాత్రమే**

**ప్రజాప్రతినిధుల కోర్టు**


**జనరల్ పాస్‌పోర్టుకు అప్లయ్**

**అమరావతి,మహానాడు:**

ముఖ్యమంత్రి పదవి పోయాక వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కష్టాలు మొదలయ్యాయి. ఇప్పటికే పార్టీకి సిట్టింగులు, కీలక నేతలు గుడ్ బై చెబుతున్నారని సతమతం అవుతుండగా, అధినేతకు తాజాగా మరో ఊహించని ఝలక్ తగిలింది. వైఎస్ జగన్ పాస్‌పోర్టు రద్దయ్యింది. దీంతో ఆయనకు పాస్‌పోర్టు కష్టాలూ వచ్చిపడ్డాయి. ముఖ్యమంత్రి పదవి పోవడంతో జగన్ డిప్లొమాట్ పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

దీంతో చేసేదేమీ లేక జనరల్ పాస్‌పోర్ట్ కోసం ఆయన దరఖాస్తు చేసుకున్నారు. 5 సంవత్సరాలు జనరల్ పాస్‌పోర్ట్ ఇవ్వాలని హైదరాబాద్ సీబీఐ కోర్టు ఆదేశించడం జరిగింది. ఈ వ్యవహారంపై విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో మాజీ సీఎం పిటిషన్ దాఖలు చేశారు.

అయితే.. దీనిపై విచారించిన కోర్టు.. కేవలం ఒక సంవత్సరానికి పాస్‌పోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. అయితే.. తనకు ఐదు సంవత్సరాలకు పాస్ పోర్టు ఇవ్వాలని హైకోర్టులో వైఎస్ జగన్ ఇవాళ.. లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ పిటిషన్‌పై విచారణ సోమవారానికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం వాయిదా వేసింది. దీంతో లండన్



ప్రయాణంను వైఎస్ జగన్ వాయిదా వేసుకున్నారు.

వైఎస్ జగన్ సెప్టెంబర్–03న సతీసమేతంగా లండన్ బయల్దేరి వెళ్లాలని అనుకున్నారు. ఇందుకు సీబీఐ ప్రత్యేక కోర్టు ఇటీవల అనుమతి కూడా ఇచ్చింది. కుమార్తె పుట్టినరోజు వేడుకల కోసం 25 దాకా అక్కడే ఉండాలని భావించారు.

ఈ తరుణంలో ఆయన విదేశీ పర్యటన వారిని ఇరకాటంలో పడేస్తోంది. దీనికి తోడు పాస్‌పోర్టు కూడా రద్దు కావడంతో చేసేదేమీ లేక వాయిదా వేసుకున్నారు. డిప్లొమాట్ పాస్‌పోర్టుకు బదులుగా జనరల్ పాస్‌పోర్టుకు అప్లయ్ చేసుకున్నారు. ఇందులోనూ ఏడాది మాత్రమే అని కోర్టు.. ఐదేళ్లు కావాలని జగన్ అడుగుతున్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ | శనివారం 07, సెప్టెంబర్ 2024

## ప్రశాంత్ వర్మ డైరెక్షన్‌లో నందమూరి మోక్షజ్ఞ



నందమూరి కుటుంబ ప్రతిష్టాత్మక వారసత్వాన్ని కొనసాగిస్తూ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు గారి మనవడు, నటసింహ నందమూరి బాలకృష్ణ గారి తనయుడు నందమూరి మోక్షజ్ఞ, సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ హనుమాన్ విజయంతో దూసుకుపోతున్న క్రియేటివ్ మేకర్ ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోస్ట్ ఎవైటెడ్ డెబ్యు చేస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో భాగమైన ఈ చిత్రాన్ని సుధాకర్ చెరుకూరి తన ఎస్ఎల్‌వి సినిమాస్‌పై లెజెండ్ ప్రొడక్షన్స్‌తో కలిసి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు. అద్భుతమైన కథనంతో మన ఇతిహాసాలు ఆధారంగా రూపొందించబడే ఈ చిత్రాన్ని మోక్షజ్ఞ పుట్టినరోజు సందర్భంగా ఈ రోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. మోక్షజ్ఞను కథానాయకుడిగా పరిచయం చేయడానికి బాలకృష్ణ, కుటుంబం సరైన ప్రాజెక్ట్, దర్శకుడి కోసం చూశారు. లార్జర్ దెన్ లైఫ్, విజువల్స్ వండర్స్ చిత్రాలను రూపొందించడంలో ప్రశాంత్ వర్మ తన సత్తా చాటారు. ప్రశాంత్ వర్మ ట్రాక్ రికార్డ్, రీసెంట్ బ్లాక్‌బస్టర్ హనుమాన్, చెప్పుకోదగ్గ పాన్ ఇండియా విజయాన్ని సాధించడంతో, ప్రశాంత్ వర్మ, మోక్షజ్ఞ లాంచ్‌ప్యాడ్‌కు పర్ఫెక్ట్ ఛాయిస్‌గా నిలిచారు.

సోషియో-ఫాంటసీ కోసం ప్రశాంత్ వర్మతో కలిసి పని చేయాలనే నిర్ణయం, బాలకృష్ణ విజన్ కి అను గుణంగా మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశం చిరస్మరణీయంగా, మైల్ స్టోన్ గా వుంటుంది, మోక్షజ్ఞ తన అరంగేట్రం కోసం, అద్భుతమైన పెర్ఫార్మెన్స్ అందించడానికి శిక్షణ తీసుకున్నారు. నందమూరి అభిమానులను, ప్రేక్షకులని అలరించడానికి నటన, ఫైట్లు, డ్యాన్స్ లో ఎక్స్ టెన్సీవ్ ట్రైనింగ్ తీసుకున్నారు.

## 'ఉరుకు పటేల' ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా వినోదాత్మకంగా ఉంటుంది.. తేజస్ కంచర్ల

హుషారు వంటి వైవిధ్యమైన చిత్రంతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ అండ్ టాలెంటెడ్ యాక్టర్ తేజస్ కంచర్ల. తేజస్ చేస్తోన్న తాజా చిత్రం 'ఉరుకు పటేల'. 'గెట్ ఉరికిఫైడ్' సినిమా ట్యాగ్ లైన్. లీడ్ ఎడ్జ్ పిక్చర్స్ బ్యానర్‌పై వివేక్ రెడ్డి దర్శకత్వంలో కంచర్ల బాల భాను ఈ సినిమాను నిర్మించారు. సన్నీ కూరపాటి సినిమాటోగ్రఫీ అందించిన ఈ సినిమాకు



ప్రవీణ్ లక్కరాజు సంగీతాన్ని సమకూర్చారు. టీజర్, ట్రైలర్ సినిమా మీద అంచనాలు పెంచాయి. ఇక సెప్టెంబర్ 7న వినాయక చవితి స్పెషల్‌గా చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో హీరో తేజస కంచర్ల మీడియాతో ముచ్చటించారు. ఆయన చెప్పిన సంగతులివే..

హుషారు తరువాత చాలా కథలు విన్నాను. ఏదైనా కొత్తగా ఉండే కథలను చేయాలని అనుకున్నా. అందుకే చాలా రొటీన్ కథలను విన్న తరువాత ఈ పాయింట్ నాకు చాలా నచ్చింది. వివేక్ ఈ పాయింట్‌ను చెప్పినప్పుడు ఎగ్జైట్ అయ్యాను. ఆ తరువాత ఇద్దరం కలిసి కథను రాసుకున్నాం. అలా ఈ మూవీ స్క్రిప్ట్‌ను పూర్తి చేశాం.

కథ అయితే రెడీ అయింది.. స్క్రిప్ట్ బాగా వచ్చింది. చాలా మంది నిర్మాతల వద్దకు వెళ్లాం. కథను వినిపించాం. అందరూ బాగానే ఉందని అన్నారు. కానీ నా మీద అంత బడ్జెట్ పెట్టడానికి ఎవ్వరూ ముందుకు రాలేదు. బిజినెస్ పాయింట్ ఆఫ్ వ్యూలో చూస్తే వాళ్లు కూడా రైటే. అందుకే చివరకు ఈ కథను మా నాన్న విన్నారు. ఆయనకు నచ్చడంతో ఈ సినిమాను నిర్మించేందుకు ముందుకు వచ్చారు.

తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో ఈ కథ ఉంటుంది. యాస అందరికీ అర్థమయ్యేలా ఉంటుంది. అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అయ్యేలానే ఉంటుంది. నేను పుట్టి పెరిగింది హైద్రాబాద్‌లోనే కాబట్టి యాసతో పెద్ద ప్రాబ్లం ఏమీ రాలేదు.

టీజర్, ట్రైలర్ చూస్తే కథ ఏంటన్నది మీకు అర్థం అవుతుంది. ప్రస్తుతం ఉన్న తరుణంలో కథ ఏంటి? సినిమా ఎలా ఉంటుంది? అనేది ఆడియెన్స్‌కు ముందే హింట్ ఇస్తే బెటర్. అందుకే మా టీజర్, ట్రైలర్ ద్వారా ఈ సినిమా ఎలా ఉండబోతోందనేది ముందే కాస్త చెప్పేశాం.

## 'మంగంపేట' ఫస్ట్ లుక్

చంద్రహాస్ కే, అంకిత సాహా కాంబినేషన్‌లో భాస్కర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ మీద గుంటక శ్రీనివాస్ రెడ్డి నిర్మించిన చిత్రం 'మంగంపేట'. గౌతం రెడ్డి ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. శ్రీహరి చెన్నం, రాజేంద్ర పోరంకి సహ నిర్మాతలుగా.. మానస్ చెరుకూరి, ప్రముఖ్ కొలుపోటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలుగా వ్యవహరించిన ఈ మూవీ గ్లింప్స్‌ను రీసెంట్‌గా విడుదల చేశారు. 'ఈశ్వర్.. 20 ఏళ్లు అయిందిరా.. ఊరిని చూడాలనిపిస్తుందిరా.. చూపిస్తావా?..', 'కొన్ని రోజులు ఆగమ్మా.. ఊరినిండా రాక్షసులే ఉన్నారు.. వాళ్లని చంపి.. ఊరిని చూపిస్తానమ్మా..','చంపాల్సింది రాక్షసుల్ని కాదు.. రావణుడ్ని..' ,'రాముడు రాలేకపోవచ్చు.. శివుడు శూలాన్ని పంపిస్తే.. చేయాల్సింది యుద్ధం కాదు.. శివ తాండవం..' అంటూ సాగిన డైలాగ్స్.. చూపించిన విజువల్స్, యాక్షన్ సీక్వెన్స్ అన్నీ కూడా అద్భుతంగా ఉన్నాయి. హీరో చంద్రహాస్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ అయితే మాస్ ఆడియెన్స్‌కు ట్రీట్ ఇచ్చేలా ఉన్నాయి.





## 'సరిపోదా శనివారం'కు బ్రహ్మరథం పట్టిన ప్రేక్షకులకు థాంక్ యూ: నాని

నేచురల్ స్టార్ నాని, క్రియేటివ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ బ్లాక్ బస్టర్ మూవీ 'సరిపోదా శనివారం'. ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా, SJ సూర్య పవర్ ఫుల్ రోల్ నటించిన ఈ చిత్రాన్ని డివివి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి హై బడ్జెట్, భారీ కాన్వాస్‌తో నిర్మించారు. ఆగస్ట్ 29న తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్ గా విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకొని, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా టీం విజయ వేడుక నిర్వహించింది. నిర్మాత దిల్ రాజు, దర్శకులు హను రాఘవపూడి, శివ నిర్వాణ, రాహుల్ సంకృత్యాన్ అతిథులుగా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది. నాని మాట్లాడుతూ..ఇక్కడికి వచ్చిన నా పెద్ద ఫ్యామిలీకి ..లవ్ యూ ఆల్. థాంక్ యు సో మచ్. ఈ రోజు ప్రతి టీం మెంబర్ మనసు విప్పి సంతోషంగా మాట్లాడుతుంటే అది నిజమైన సక్సెస్ కి నిర్వచనం. ఈ వేడుక చూస్తుంటే మనసు నిండిపోయింది. చుట్టూ వరదలు వున్నాయి. చాలా మందికి కష్టంగా వుంది. ఇలాంటి పరిస్థితిలో సరిపోదా శనివారం ఆడియన్స్ కొంచెం రిలీఫ్ ఇచ్చింది. బయట చాలా గ్లూమీగా వుంది. కాసేపు మైండ్ దాని నుంచి తీసేయడానికి వాళ్ళందరికీ కొంచెం ఎంటర్ టైన్మెంట్ ఇచ్చిదన్నది ఈ సినిమాకి దక్కిన బిగ్గెస్ట్ సక్సెస్. మురళీ గారు, కార్తిక్ గారు సూపర్ గా వర్క్ చేశారు. ఎస్జే సూర్య గారి పెర్ఫార్మెన్స్ ని ఒక ప్రేక్షకుడిలా ఎంజాయ్ చేశా. ఆయన సినిమాని ఎంతగానో ఓన్ చేసుకొని పని చేశారు. చారు గా ప్రియాంక అద్భుతంగా నటించింది. నిర్మాత గా కళ్యాణ్ ఫస్ట్ సినిమా ఇది. బ్లాక్ బస్టర్ కొట్టాడు. తను చేసే నెక్స్ట్ ప్రాజెక్ట్స్ బ్లాక్ బస్టర్ కొట్టాలని కోరుకుంటున్నాను. చైల్డ్ ఎపిసోడ్ లో పని చేసిన పిల్లలు చక్కగా చేశారు. ఈ సినిమాకి పని చేసిన అందరికీ పేరుపేరునా థాంక్స్. మీ అందరి కష్టం వల్లే సక్సెస్ ని ఇంత ఘనంగా సెలబ్రేట్ చేసుకుంటున్నాం. శనివారం మాత్రమే రెచ్చిపోయేవాడిని శనివారమోడు అంటారు. సినిమా నచ్చితే రోజూ రెచ్చిపోయేవాళ్ళని తెలుగు ప్రేక్షకులు అంటారు. థాంక్ యూ సో మచ్' అన్నారు.

## సిద్ధు జొన్నలగడ్డ హీరోగా 'జాక్- కొంచెం క్రాక్'



సిద్ధు జొన్నలగడ్డ.. రీసెంట్‌గా డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్ టిల్లు స్క్వేర్తో బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయటానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో జరుగుతోన్న షెడ్యూల్‌లో ప్రకాష్‌రాజ్, నరేష్, బ్రహ్మాజీ తదితరులతో హిలేరియస్ కామెడీ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. వీరితో పాటు సిద్ధు తిరుగులేని కామెడీ టైమింగ్ ప్రేక్షకులకు తిరుగులేని ఎంటర్‌టైన్మెంట్‌ను అందించనుంది. ఇప్పటి వరకు 80 శాతం చిత్రీకరణ పూర్తయ్యింది. నేపాల్‌లో తదుపరి షెడ్యూల్‌ను చిత్రీకరించటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ షెడ్యూల్‌ను సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభించనున్నారు. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు. సరికొత్త జోనర్, ఫ్రెష్ కామెడీ, వావ్ అనిపించే సౌండ్ ట్రాక్‌ను అచ్చు రాజమణి సిద్ధం చేస్తున్నారు. సినిమాపై మంచి అంచనాలున్నాయి.

## సాయిదుర్గ తేజ్‌తో ఐశ్వర్య లక్ష్మి

మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్ఘ తేజ్ స్ట్రాంగ్ కంటెంట్ సబ్జెక్ట్‌లను ఎంచుకుంటూ వరుస సూపర్ హిట్స్ తో దూసుకుపోతున్నారు. 'విరూపాక్ష', 'బ్రో' బ్లాక్‌బస్టర్ విజయాల తర్వాత, రోహిత్ కెపి దర్శకుడిగా మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేస్తున్నారు. హనుమాన్ సెన్సేషనల్ పాన్ ఇండియా విజయం తర్వాత, నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో ఫీమేల్ లీడ్ కి ప్రాముఖ్యత ఉంది, మేకర్ సాయి దుర్గ తేజ్ సరసన నటించడానికి మోస్ట్ ట్యాలెంటెడ్ ఐశ్వర్య లక్ష్మిని ఎంపిక చేశారు. ఐశ్వర్య పుట్టినరోజు సందర్భంగా వసంతగా ఆమె క్యారెక్టర్ ని పరిచయం చేశారు. ఎడారి లాంటి ల్యాండ్‌స్కేప్‌లో సెట్ చేసిన పోస్టర్ లో ఐశ్వర్య లుక్ ఆకట్టుకుంది. ఈ చిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఆర్ఎఫ్‌సీలో వేసిన మ్యాసీఇవ్ సెట్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ హై-ఆక్టేన్, పీరియడ్-యాక్షన్ డ్రామాలో సాయి దుర్ఘ తేజ్ పవర్ ఫుల్ పాత్రను పోషిస్తున్నారు. ఈ సినిమా కోసం ఆయన సరికొత్తగా మేకోవర్ అయ్యారు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144